WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

RNI: APTEL/2020/79173 జాతీయ తెలుగు దినపత్రిక
www.swarnasagaram.com

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 61 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | సోమవారం 2 మార్చి 2026 | వెల : 2-00

## మమతా బెనర్జీ నుంచి బంగాల్‌ను విముక్తి చేయడమే మా లక్ష్యం

- అక్రమ చొరబాటుదారులకు అండగా మమతా బెనర్జీ
- ఆమె అవినీతిమయ టీఎంసీ ప్రభుత్వం నుంచి బంగాల్‌కు విముక్తి కల్పించడమే మా లక్ష్యం
- బీజేపీ చీఫ్ నతిన్ నబీన్ కీలక వ్యాఖ్యలు



2

## లెబనాన్‌లోని భారతీయులకు అత్యవసర హెచ్చరిక



- ప్రయాణాలు మానుకోవాలని ఎంబసీ సూచన
- ఇరాన్ పై ఇజ్రాయెల్, అమెరికా భీకర దాడులు
- లెబనాన్‌లోని భారతీయులకు ఎంబసీ కీలక సూచనలు



## డీఎంకే అధికార స్వప్నాలు పీడకలలుగా మారడం ఖాయం

- వచ్చే ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ప్రధాని మోదీ ధీమా
- "తమిళనాడులో తిరిగి అధికారంలోకి వస్తామని కొందరు కలలు కంటున్నారు
- కానీ ఎన్‌డీఏ ర్యాలీని చూస్తే వారి కలలు పీడకలలగానే మిగిలిపోతాయి
- డీఎంకేను ఇంటికి పంపాలని ఇప్పటికే ప్రజలు నిశ్చయించుకున్నారు
- ఎన్‌డీఏ ర్యాలీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.

2

# రాజధానికి 'న్యాయ' సొబగులు!

- అమరావతిలో పలు నిర్మాణాలకు సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ శ్రీకారం
- జ్యుడిషియల్ అకాడమీ, హైకోర్టు అతిథిగృహానికి శంకుస్థాపన
- హైకోర్టు న్యాయమూర్తుల నివాస సముదాయానికి ప్రారంభోత్సవం
- పాల్గొన్న సీఎం చంద్రబాబు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, హైకోర్టు సీజే, న్యాయమూర్తులు
- న్యాయాధికారులు, ట్రైనీ న్యాయమూర్తులు, శిక్షణార్థుల నివాసం కోసం జీ+8 అంతస్తులతో అకాడమీ హాస్టల్ బ్లాక్ నిర్మించనున్నారు.
- ఇండోర్ స్పోర్ట్స్, రిక్రియేషన్ బ్లాక్‌లో 108 సీట్ల డైనింగ్ హాల్, 10 సీట్ల వీఐపీ డైనింగ్ హాల్, పూర్తి



**అమరావతి, స్వర్ణసాగరం**

ఏపీ న్యాయవ్యవస్థలో కీలక ఘట్టాలకు రాజధాని అమరావతి వేదికైంది. అమరావతికి శోభతెచ్చేలా పలు నిర్మాణాలకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ శ్రీకారం చుట్టారు. ఆదివారం మధ్యాహ్నం తిరుపతి నుంచి విజయవాడకు చేరుకున్న సీజేఐ.. గన్నవరం విమానాశ్రయం నుంచి నేరుగా అమరావతికి చేరుకున్నారు. పలు కార్యక్రమాల్లో తీరికలేకుండా గడిపారు. ముఖ్య అతిథిగా హాజరై తుళ్లూరు మండలం పిచ్చుకలపాలెంలో ఏర్పాటుకానున్న 'ఏపీ జ్యుడిషియల్ అకాడమీ' నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రయంలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌తోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ పీఎస్ నరసంహా, జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్ర, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టి, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, హైకోర్టు న్యాయమూర్తులు పాల్గొన్నారు. అంతకుముందు సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, ఇతర న్యాయమూర్తులకు వేదమంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల మధ్య పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం జస్టిస్ సూర్యకాంత్ జ్యుడిషియల్ అకాడమీకి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యుడిషియల్ అకాడమీ, రాజధాని అమరావతి అభివృద్ధి పనులపై రూపొందించిన వీడియో డాక్యుమెంట్‌ను అతిథులు తిలకించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) సాయిప్రసాద్, సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు, జీఏడీ ముఖ్యకార్యదర్శి శ్యామలరావు, పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి - మిగతా3లో



## గుప్పిట్లో ఇజ్రాయెల్ పౌరులు!

- ఇజ్రాయెల్ - ఇరాన్ ఉద్రిక్తతలతో టెల్ అవీవ్‌లో భయానక పరిస్థితులు
- సైరన్ల మోత, పేలుళ్ల శబ్దాలతో బంకర్లలో తలదాచుకున్న జనం
- దాడుల ధాటికి దెబ్బతిన్న భవనాలు, రోడ్లపై చెల్లాచెదురుగా అద్దాలు

## పేలుడు ఘటనకు బాధ్యులందరిపైనా చర్యలు

బాణసంచా వ్యాపారంలో వైకాపా నేత లింకులపైనా విచారణ

బాధిత కుటుంబాల ఇళ్లకు వెళ్లి చెక్కులు అందజేసిన మంత్రులు



**కాకినాడ/అమరావతి, స్వర్ణసాగరం**

సామర్లకోట గ్రామీణం: కాకినాడ జిల్లా వేట్లపాలెం బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడుకు కారణమైన బాధ్యులందరిపైనా చర్యలు తీసుకోవడంతో పాటు.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిశితమైన పర్యవేక్షణ వ్యవస్థలను అమలుచేస్తామని మంత్రులు అనిత, నారాయణ, సుభాష్ అన్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌తో కలిసి ఆదివారం ఘటనా ప్రదేశాన్ని వీరు పరిశీలించారు. 'ఈ ఘటనలో యజమాని నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపం ఉన్నాయి. భద్రత కోసం పటిష్ఠమైన నిబంధనలు తెచ్చినా ఇలాంటివి జరగడం దురదృష్టకరం. దీనికి బాధ్యులుగా నలుగురు అధికారులను సస్పెండ్ చేసి సమగ్ర విచారణకు ఆదేశించాం' అని హోంమంత్రి అనిత అన్నారు. 'తప్పిదం ఎవరిదైనా కూలీలు బాధితులయ్యారు. వారందరికీ ప్రభుత్వం అండగా నిలుస్తుంది. బాధిత కుటుంబాలకు - మిగతా3లో



## ప్రతీ రైతు దీని గురించి ప్రశ్నించాలి

- ఇది రాజకీయ అంశం కాదు... అందరం కలిసి పోరాడదాం
- కేంద్ర ప్రభుత్వం ఎత్తు కుదిస్తుంటే చంద్రబాబు కిమ్మనలేదు
- ప్రతీ ఇంట్లో చర్చ జరగాలి.. ఇది రాజకీయ సమస్య కాదు
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

**కడప/అమరావతి, మహానగర్**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకునే నిర్ణయాలన్నీ రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. వైఎస్ జగన్ హయాంలో పోలవరం ప్రాజెక్టు - మిగతా3లో

# భారతీయుల డీఎన్ఏలోనే మధ్యవర్తిత్వం

- వివాదాల పరిష్కారానికి అది గొప్ప సాధనం
- 'మధ్యవర్తిత్వంపై రాష్ట్రస్థాయి చర్చాగోష్ఠి'లో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్
- వివాదాల పరిష్కారానికి మధ్యవర్తిత్వం అనేది ఒక ఆదర్శమైన మార్గం
- న్యాయవ్యవస్థలో కేసుల భారం అధికంగా ఉంది
- ఎన్నో రకాల కారణాలతో ప్రజలు న్యాయస్థానాలకు వస్తున్నారు




**అమరావతి, స్వర్ణసాగరం**

'వివాదాల పరిష్కారానికి ప్రభావవంతమైన సాధనం మధ్యవర్తిత్వమే.. ఇది భారతీయుల డీఎన్ఏలోనే ఉంది. కొన్ని వేల ఏళ్ల కిందటి నుంచే చరిత్ర ఈ విషయం చెబుతోంది' అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. 'మధ్యవర్తిత్వం తక్కువ ఖర్చుతో ఎన్నో వివాదాలు పరిష్కరిస్తుంది. సామరస్యంగా, సంతోషంగా జీవించేందుకు దోహదపడుతుంది' అని సూచించారు. ఆదివారం విజయవాడలో జరిగిన 'మధ్యవర్తిత్వంపై రాష్ట్రస్థాయి చర్చాగోష్ఠి'లో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. అందులోని ప్రధాన అంశాలు.. వివాదాల పరిష్కారానికి మధ్యవర్తిత్వం అనేది ఒక ఆదర్శమైన మార్గం. దిల్లీలో తొలి అంతర్జాతీయ మధ్యవర్తిత్వ సదస్సులో దీనికి సంబంధించిన ప్రతిపాదన తెచ్చాను. ఇప్పుడిది జాతీయవిధానంగా - మిగతా3లో

# డీఎంకే అధికార స్వప్నాలు పీడకలలుగా మారడం ఖాయం

తమిళనాడులో ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార డీఎంకేపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. తిరిగి అధికారంలోకి వస్తామని చెబుతున్న డీఎంకేకు అది పీడకలగానే మిగిలిపోతుందని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికలు రాష్ట్రానికి కీలక టర్నింగ్ పాయింట్?గా మారుతుందని అభిప్రాయపడ్డారు. మదురైలో నిర్వహించిన ఎన్‌డీఏ ర్యాలీలో ఆయన ప్రసంగించారు. "తమిళనాడులో తిరిగి అధికారంలోకి వస్తామని కొందరు కలలు కంటున్నారు. కానీ ఎన్?డీఏ ర్యాలీని చూస్తే వారి కలలు పీడకలలగానే మిగిలిపోతాయి. ఈ అసెంబ్లీ ఎన్నికలు తమిళనాడుకు టర్నింగ్ పాయింట్. డీఎంకేను ఇంటికి పంపాలని ఇప్పటికే ప్రజలు నిశ్చయించుకున్నారు. ఎన్?డీఏ ప్రభుత్వంతోనే మార్పు సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది ఎన్?డీఏ ప్రభుత్వమే. 25ఏళ్ల తర్వాత 2021లో పూర్తి మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. కానీ వారు సరైన సుపరిపాలనను అందించలేదు. మొత్తం రాష్ట్రాన్ని లూటీ చేశారు. వారసత్వ రాజకీయాల గురించి ఆలోచిస్తూ ప్రజల ఆకాంక్షలను పట్టించుకోలేదు. మదురైను ప్రేమించిన ఎంజీఆర్?తో ఇక్కడి ప్రజలు అండగా నిలిచారు. అందుకే డీఎంకేకు మదురై అంటే ఇష్టం లేదు. ఇంకా మదురైకు మాఫియా తరహా రాజకీయాలను తీసుకువచ్చారు. డ్రైనేజీ, చెత్త నిర్వహణ సరిగ్గా లేదు. జాతీయ శుభ్రత ర్యాకింగ్స్?లో అట్టడుగు స్థానానికి తీసుకెళ్లింది. అవినీతి వల్ల మేయర్ కూడా రాజీనామా చేయాల్సి వచ్చింది. డీఎంకే పేదల కోసం పనిచేయదు ఇతరులను కూడా చేయనియ్యదు. తమిళనాడులో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద దాదాపు ఆరు లక్షల ఇళ్లు పూర్తయ్యాయి. ఆ కుటుంబాలకు సొంత ఇల్లు వచ్చి గౌరవంతో ఉంటున్నారు. ఇదే సమయంలో మరో మూడు లక్షల ఇళ్లు ఇప్పటికీ పెండింగ్?లోనే ఉన్నాయి. డీఎంకే ప్రభుత్వం సర్వేలు చేయకుండా కాలయాపన చేయడమే కారణం. డీఎంకే



చిల్లర రాజకీయాల వల్ల పేద కుటుంబాలు ఎందుకు ఇబ్బందులు పడాలి."

"తమిళనాడులోని మహిళలు కష్టాల్లో చిక్కుకుపోయారు. రాష్ట్రంలో రోజురోజుకూ క్రైమ్? పెరిగిపోతుంది. ఆల్కహాల్, డ్రగ్? మాఫియాతో తమ కుటుంబాలు నాశనం అవ్వడాన్ని వారుక ల్లారా చూస్తున్నారు. అమ్మ జయలలిత పాలనలో ఎంత మెరుగ్గా జీవించామో అని వారు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారు. అయితే, ప్రతీ ఒక్క తమిళ తల్లి, సోదరి, కూతురుకి ఒక మాట ఇస్తున్నాను. ఎన్?డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటగా రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్?పై దృష్టి పెడతాం. డ్రగ్? మాఫియా, క్రిమినల్స్?ను జైలులో వేస్తాం. మహిళల అభివృద్ధికి, సాధికారతకు ఎన్?డీఏ ఎప్పుడూ కట్టుబడి ఉంటుంది." అని మోదీ అన్నారు.

"రామేశ్వరానికి ఉన్న పాత పంబాన్? బ్రిడ్జ్?కు దాదాపు వందేళ్లు పూర్తయ్యాయి. ఇంత కాలం తర్వాత దానిని మార్చాల్సిన పరిస్థితి ఏర్పడింది. కానీ డీఎంకే, కాంగ్రెస్? కూటమి 2004 నుంచి 2014 వరకు పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేసింది? రైళ్లు చాలా నిధానంగా వెళ్లాల్సి వచ్చేది. ఇంకా ప్రభుత్వ ఫైళ్లు కూడా దానికంటే మెల్లగా కదిలేవి. కానీ మా ప్రభుత్వం ఆధునిక పాంబన్? బ్రిడ్జ్?కు అనుమతులు ఇచ్చాం. గతేడాది దానిని ప్రారంభించే అదృష్టం నాకు దక్కింది. మా పనితీరులో వేగాన్ని ప్రదర్శించాం. అందుకే ఇప్పుడు రైళ్లు కూడా వేగంగా పరిగెడుతున్నాయి. 2009 నుంచి 2014 మధ్య డీఎంకే, కాంగ్రెస్? పాలనలో తమిళనాడుకు రూ. 880 కోట్లు కేటాయించారు. ఒక్క 2026–27 ఆర్థిక సంవత్సరంలోనే రూ. 7,600 కోట్లు కేటాయించాం. ఇది దాదాపు ఎనిమిది రెట్లు ఎక్కువ." అని ప్రధాని మోదీ అన్నారు.

# మమతా బెనర్జీ నుంచి బంగాల్‌ను విముక్తి చేయడమే మా లక్ష్యం

అవినీతిలో కూరుకుపోయిన మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వ దుష్పరిపాలన నుంచి బంగాల్?ను విముక్తి చేయాల్సిన అవసరం ఉందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అన్నారు. బంగాల్ ప్రజలు ప్రస్తుతం రాష్ట్రంలో పెను మార్పు కోసం తహతహలాడుతున్నారని, నిజమైన 'పరిబోర్తన్' (మార్పు) కోసం ఆకాంక్షిస్తున్నారని పేర్కొన్నారు. ఆదివారం కూచ్ బెహార్‌లో పార్టీ చేపట్టిన 'పరిబోర్తన్ యాత్ర' ప్రారంభించిన ఆయన, మమతా బెనర్జీ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు.

## దేశ భద్రతకు ముప్పు!

ఎస్ఐఆర్ చేపట్టి ఓటర్ల జాబితాలోని అక్రమ చొరబాటుదారులను తొలగించే ప్రయత్నం ఎలక్షన్ కమిషన్ చేస్తే, దానిని మమతా బెనర్జీ అడ్డుకునే ప్రయత్నం చేశారని నితిన్ నబీన్ ఆరోపించారు. "మమతా బెనర్జీ తన పార్టీ ఓటు బ్యాంక్‌ను కాపాడుకోవడం కోసం, ఓటర్ల జాబిలోని చొరబాటుదారులకు రక్షించేందుకు సుప్రీంకోర్టుకు వెళ్లారు" అని విమర్శించారు. అయితే ఈసీ మాత్రం బంగాల్ యువత ఉద్యోగులను కొల్లగొడుతున్న సుమారు 50 లక్షల మందికిపైగా అక్రమ చొరబాటుదారుల పేర్లను ఓటర్ జాబితా నుంచి తొలగించామని, రాష్ట్రంలో అక్రమ వలసదారుల కాలం చెల్లిందని అన్నారు. ఎస్?ఐఆర్? పూర్తి చేసిన తర్వాత బంగాల్



ఓటర్ జాబితా నుంచి 63.66 లక్షల పేర్లను తొలగించినట్లు ఈసీ ఇంతకు ముందే ప్రకటించిన నేపథ్యంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. "వాస్తవానికి ఓటర్ జాబితా నుంచి తొలగించబడిన వారంతా చొరబాటుదారులే. వారు అసలైన పౌరులకు చెందాల్సిన ప్రభుత్వ ఉద్యోగాలను, సంక్షేమ పథకాల ప్రయోజనాలను అక్రమంగా అనుభవిస్తున్నారు. పైగా వాళ్లు దేశభద్రతకు ముప్పుగా పరిణమించారు. మమతా బెనర్జీ అక్రమ చొరబాటుదారుల కోసం నకిలీ పత్రాలు సృష్టించి రక్షణ కల్పించారు. కానీ ఇప్పుడు మనం (బీజేపీ కార్యకర్తలను ఉద్దేశించి) కేవలం చొరబాటుదారులను రాష్ట్రం నుంచి తరిమి వేయడమే కాకుండా, బంగాల్?లోని అభివృద్ధిని పరుగులు పెట్టించే ఒక నిర్ణయాత్మక ప్రభుత్వాన్ని స్థాపించాల్సిన అవసరం ఉంది."

## మమతా ఓటు బ్యాంక్ రాజకీయం

'మమతా బెనర్జీ ఓటర్ల జాబితాలోని చొరబాటుదారులను కాపాడుకోవడం కోసం కోర్టులకు పరుగులు తీశారు. ఎందుకంటే వారే ఆమె పార్టీకి ఓటు బ్యాంక్?. కానీ రాష్ట్రంలో మహిళలు అవమానాలకు గురవుతుంటే మాత్రం, ఆమె కళ్లు మూసుకున్నారు' అని నితిన్ ఆరోపించారు. చొరబాటుదారు లను ఉద్దేశించి మాట్లాడుతూ, 'బంగాల్? నుంచి మిమ్మల్ని తరిమేసే సమయం ఆసన్నమైంది' అని అన్నారు.

## ఏకంగా 63.66 లక్షల ఓటర్ల తొలగింపు

బంగాల్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈసీ శనివారం అధికారిక గణాంకాలు విడుదల చేసింది. గతేడాది నవంబర్?లో ప్రారంభించిన ఎస్ఐఆర్ ద్వారా 63.66 లక్షల ఓటర్ల పేర్లను (మొత్తం ఓటర్లలో 8.3 శాతం) తొలగించామని స్పష్టం చేసింది. దీనితో రాష్ట్ర ఓటర్ల సంఖ్య 7.66 కోట్ల నుంచి 7.04 కోట్లకు చేరింది. 2002 తరువాత జరిగి ఈ భారీ ప్రక్షాళనలో మరో 60.06 లక్షల మంది ఓటర్లను అండర్ అడ్జ్యుడికేషన్ విభాగంలో ఉంచారు. వీరి అర్హతపై మరికొన్ని వారాల్లో న్యాయ విచారణ జరగనుంది. ఇది నియోజకవర్గాల స్థాయి సమీకరణాలను మరింత మార్చే అవకాశం ఉంది.

# ఖమేనీ మృతితో జమ్ముకశ్మీర్‌లో ఉద్రిక్తత

శ్రీనగర్: ఇరాన్ అత్యున్నత నేత అయతొల్లా అలీ ఖమేనీ మృతితో జమ్ముకశ్మీర్‌లో ఉద్రిక్తతలు తలెత్తాయి. అమెరికా–ఇజ్రాయెల్ జరిపిన దాడిలో ఖమేనీ ప్రాణాలు కోల్పోయినట్లు వార్తలు వెలువడటంతో ఆదివారం కశ్మీర్ లోయతో పాటు జమ్మూలోని పలు ప్రాంతాల్లో నిరసనలు మిన్నంటాయి. షియా సామాజిక వర్గం అధికంగా ఉన్న ప్రాంతాల్లో వేలాది మంది ప్రజలు రోడ్లపైకి వచ్చి, తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్పందిస్తూ, ప్రజలందరూ సంయమనం పాటించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. అయతొల్లా అలీ ఖమేనీ మృతి దరిమిలా శ్రీనగర్ సహా కశ్మీర్‌లోని మెజారిటీ ప్రాంతాలు, జమ్ము శివారులోని భటిండి, రాంబన్ జిల్లాలోని చందర్‌కోట్ తదితర ప్రాంతాల్లో ఆకస్మికంగా నిరసన ప్రదర్శనలు చోటుచేసుకున్నాయని అధికారులు తెలిపారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో శాంతిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న ముఖ్యమంత్రి.. ఇరాన్‌లో ఉన్న జమ్ముకశ్మీర్ విద్యార్థులు, ఇతరుల భద్రత విషయంలో తమ ప్రభుత్వం కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో సంప్రదింపులు జరుపుతోందని భరోసా అన్నారు. శాంతియుతంగా నిరసన తెలిపే వారిపై బలప్రయోగం చేయవద్దని, పోలీసులు,



పరిపాలనా యంత్రాంగం నిగ్రహంతో వ్యవహరించాలని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా 'ఎక్స్' వేదికగా కోరారు. మరోవైపు ఈ ఆకస్మిక నిరసనల నేపథ్యంలో భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షిస్తున్నారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిఘా ఉంచాలని, క్షేత్రస్థాయిలో పరిస్థితిని నిశితంగా గమనించాలని జిల్లా పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి.

## ఇరాన్ ప్రతీకార దాడులతో భయం గుప్పిట్లో ఇజ్రాయెల్ పౌరులు!

ఇజ్రాయెల్ – ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరడంతో ఇజ్రాయెల్ వాణిజ్య రాజధాని టెల్ అవీవ్‌లో భయానక వాతావరణం నెలకొంది. ఇరు దేశాల మధ్య జరుగుతున్న దాడులు నివాస ప్రాంతాలను తాకడంతో సామాన్య పౌరులు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. నిన్న రాత్రి అకస్మాత్తుగా మోగిన వైమానిక దాడుల సైరన్లు, పేలుళ్ల శబ్దాలతో జనం బెంబేలెత్తిపోయారు. ప్రాణభయంతో ఇళ్లలోని సేఫ్ రూమ్‌లు, అండర్ గ్రౌండ్ బంకర్ల వైపు పరుగులు తీశారు. ఆ భయానక రాత్రి గురించి ఓ స్థానికుడు వివరిస్తూ.. "సైరన్ల శబ్దాలు వినగానే వెంటనే బంకర్లలోకి వెళ్లేంత సమయం మాకు దొరికింది. భారీ శబ్దాలు, పేలుళ్లు వినిపించడంతో మేం షెల్టర్‌లోనే ఉండిపోయాం. పగలు, రాత్రి మొత్తం అక్కడే గడిపాం" అని తెలిపారు. మరోవైపు అపార్ట్‌మెంట్‌లోని సేఫ్ రూమ్‌లో తలదాచుకున్న మరో వ్యక్తి మాట్లాడుతూ.. "భారీ శబ్దాలు వినిపించాయి. ఇప్పుడు బయటకు వచ్చి చూస్తే అంతా ధ్వంసమై కనిపించింది. అద్దాలు పగిలిపోయి, శిథిలాలు రోడ్లపై పడ్డాయి. అయితే ముఖ్యమైన విషయం ఏంటంటే.. అందరూ క్షేమంగా ఉన్నారు" అని పేర్కొన్నారు. మరికొందరు త్రుటిలో పెను ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. "నిన్న రాత్రి మేం ఇక్కడ లేము, వేరే చోట నిద్రపోయాం. ఉదయం వచ్చి చూసేసరికి మా ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది" అని ఓ బాధితుడు తన నివాసం శిథిలాల వద్ద నిలబడి ఆవేదన వ్యక్తం చేశారు. దాడుల కారణంగా నగరంలోని పలు భవనాలు దెబ్బతిన్నాయి. కిటికీల అద్దాలు పగిలిపోగా, ఎమర్జెన్సీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఆస్తి నష్టం భారీగా జరిగినా, తమ ప్రాంతంలో ప్రాణనష్టం లేకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. భయం, ఆందోళన మధ్య బతుకుతున్న సామాన్యులు ఈ యుద్ధం త్వరగా ముగిసి శాంతి నెలకొనాలని కోరుకుంటున్నారు.

## లెబనాన్‌లోని భారతీయులకు అత్యవసర హెచ్చరిక



ఇరాన్ పై ఇజ్రాయెల్–అమెరికా దాడులతో మధ్యప్రాచ్యంలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో, లెబనాన్‌లోని భారత రాయబార కార్యాలయం అక్కడి భారతీయులను అప్రమత్తం చేసింది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా, భారతీయులు అనవసర ప్రయాణాలను మానుకోవాలని, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ స్థానిక యంత్రాంగం జారీ చేసే భద్రతా సూచనలను కచ్చితంగా పాటించాలని ఆదివారం ఒక ప్రకటనలో సూచించింది. లెబనాన్‌లోని భారతీయులు ఎవరైనా అత్యవసర సహాయం కోసం ఎంబసీని సంప్రదించవచ్చని తెలిపింది. ఇందుకోసం 96176860128 మొబైల్ నంబర్ లేదా షశీఅం.ఎవఱతీబ్ఏఎముు.స్త్రశీజ.ఱఅ మెయిల్ ఐడీని అందుబాటులో ఉంచింది. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే ఈ నంబర్లను సంప్రదించాలని కోరింది. మరోవైపు... ఇరాన్, గల్ఫ్ ప్రాంతంలో జరుగుతున్న పరిణామాలపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అన్ని పక్షాలు సంయమనం పాటించాలని, ఉద్రిక్తతలను పెంచకుండా సమస్యలను చర్చలు, దౌత్య మార్గాల ద్వారా పరిష్కరించుకోవాలని భారత విదేశాంగ శాఖ కోరింది. పౌరుల భద్రతకే అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, దేశాల సార్వభౌమాధికారాన్ని గౌరవించాలని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. కేవలం లెబనాన్ మాత్రమే కాకుండా.. ఇరాన్, ఖతార్, యూఏఈ దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు కూడా అక్కడి భారతీయులకు హెచ్చరికలు జారీ చేశాయి. ఇరాన్‌లోని భారతీయులు సాధ్యమైనంత వరకు ఇళ్లలోనే ఉండాలని, అనవసరంగా బయట తిరగవద్దని టెహ్రాన్‌లోని ఎంబసీ సూచించింది. ఖతార్, యూఏఈలలో కూడా భారతీయులు స్థానిక అధికారుల హెచ్చరికలు గమనిస్తూ, సైనిక స్థావరాలకు దూరంగా ఉండాలని ఆయా ఎంబసీలు స్పష్టం చేశాయి. ఆయా ప్రాంతాల్లోని మిషన్లు భారతీయులతో నిరంతరం టచ్‌లో ఉన్నాయని అధికారులు తెలిపారు.

## పాక్ డ్రోన్ కలకలం.. భారత సైన్యం కాల్పులు



శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లోని సరిహద్దు నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) వెంబడి పాకిస్తాన్ మరోమారు తన కవ్వింపు చర్యలను ప్రదర్శించింది. ఆదివారం పూంచ్ జిల్లాలోని దిగ్వార్ సెక్టార్‌లో పాకిస్తాన్‌కు చెందిన ఒక అనుమానాస్పద డ్రోన్ భారత గగనతలంలోకి చొరబడటంతో అప్రమత్తమైన భారత భద్రతా దళాలు గాల్లోకి కాల్పులు జరిపాయి. సరిహద్దుల్లోని ఫార్వర్డ్ పోస్ట్‌ల వద్ద పహారా కాస్తున్న సైనికులు ఆకాశంలో డ్రోన్ అసాధారణ కదలికలను గుర్తించారు. అది పాక్ భూభాగం నుంచి వస్తున్న డ్రోన్‌గా నిర్ధారించుకున్న వెంటనే సైన్యం దాన్ని కూల్చివేసేందుకు పన్నెండు రౌండ్లకు పైగా కాల్పులు జరిపింది. భారత బలగాల కాల్పుల ధాటికి తాళలేక ఆ డ్రోన్ వెంటనే తిరిగి పాక్ ఆక్రమిత కశ్మీర్ (ప్రాశీఖ) వైపు వెళ్లిపోయింది. ఈ ఘటనలో ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. గత మూడు రోజుల వ్యవధిలోనే ఈ ప్రాంతంలో ఇలాంటి ఘటన చోటుచేసుకోవడం ఇది రెండోసారి కావడం గమనార్హం. ఫిబ్రవరి 27న కూడా పూంచ్ సెక్టార్‌లోనే సరిహద్దు రేఖ వెంబడి ఒక డ్రోన్ కనిపించగా, అప్పుడు కూడా భారత సైన్యం కాల్పులు జరిపి దాన్ని తరిమికొట్టింది. వరుసగా డ్రోన్లు చొరబడుతుండటంతో సరిహద్దు భద్రతా దళాలు అత్యున్నత స్థాయి అప్రమత్తతను ప్రకటించాయి. ఈ డ్రోన్ చొరబాటు వెనుక భారత భూభాగంలోకి ఆయుధాలు, పేలుడు పదార్థాలు లేదా మాదకద్రవ్యాలను చేరవేసే కుట్ర ఉండవచ్చని భద్రతా సంస్థలు అనుమానిస్తున్నాయి. కాగా తాజా ఘటనలో డ్రోన్ ద్వారా ఏవైనా అనుమానాస్పద వస్తువులను జారవిడిచారా అనే కోణంలో అణువణువూ గాలిస్తున్నారు. అంతర్జాతీయంగా ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, సరిహద్దుల వెంబడి భారత్ తన నిఘా వ్యవస్థను మరింత పటిష్ఠం చేసింది.

## నాగ్‌పుర్‌లో భారీ పేలుడు.. 15 మంది మృతి



నాగ్‌పుర్: మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌లో భారీ పేలుడు సంభవించింది. కటోల్‌లోని పేలుడు పదార్థాల తయారీ పరిశ్రమ ఎస్‌బీఎల్ కంపెనీలో ఆదివారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. ఈ ఘటనలో 15 మంది మృతిచెందగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను నాగ్‌పూర్‌లోని ఆరెంజ్ సిటీ ఆసుపత్రికి తరలించారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీయడానికి సహాయక చర్యలు జరుగుతున్నాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాముందని అధికారులు భావిస్తున్నారు. ఈ పరిశ్రమలో డిటోనేటర్లతో పాటు భూకంప పేలుడు పదార్థాలు తయారు చేస్తారని స్థానికులు తెలిపారు. పేలుడు సంభవించిన సమయంలో, 30 మందికి పైగా పరిశ్రమలో పని చేస్తున్నారని తెలిపారు. ఈ పేలుడు ధాటికి చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. సమాచారం

# రాజధానికి 'న్యాయ' సొబగులు!

-మొదటిపేజీ తరువాయి

సురేష్‌కుమార్, ఏపీ జ్యుడిషియల్ అకాడమీ డైరెక్టర్ పురుషోత్తంకుమార్, గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఎస్పీ వకుల్ జిందాల్, అడ్వొకేట్ జనరల్(ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ, అదనపు సొలిసిటర్ జనరల్ కనకమేడల రవీంద్రకుమార్, హైకోర్టు రిజిస్ట్రార్లు, పలువురు న్యాయాధికారులు ఈ పాల్గొన్నారు. జ్యుడిషియల్ అకాడమీ శంకుస్థాపన కార్యక్రమం పూర్తయిన వెంటనే సీజేఐ నేలపాడు గ్రామం దగ్గరున్న ప్రస్తుత హైకోర్టు సమీపంలోని న్యాయమూర్తుల గృహ సముదాయానికి చేరుకున్నారు. ఆ సముదాయానికి పక్కనే ఉన్న స్థలంలో 'ఏపీ హైకోర్టు అతిథి గృహం, క్లబ్ భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు పాల్గొన్నారు. ఆ తర్వాత హైకోర్టు న్యాయమూర్తుల నివాసం కోసం అధునాతన హంగులతో నిర్మించిన గృహ సముదాయాన్ని ప్రారంభించారు.

**1) అకాడమీ వివరాలివీ..**

ఏపీ సీఆర్‌డీఏ ఆధ్వర్యంలో పిచ్చుకలపాలెం గ్రామ పరిధిలో 4.83 ఎకరాల విస్తీర్ణంలో జ్యుడిషియల్ అకాడమీ నిర్మితం కానుంది. రూ.165 కోట్లతో దీని నిర్మాణానికి పరిపాలనా అనుమతులిస్తూ రాష్ట్రప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులిచ్చింది. ఆధునిక హంగులతో అకాడమీ భవనాన్ని నిర్మించనున్నారు. అకడమిక్ బ్లాక్ బేస్‌మెంట్‌తో పాటు జీం3 అంతస్తులతో, హాస్టల్ బ్లాక్ జీం8 తరహాలో నిర్మితం కానున్నాయి. ఇండోర్ స్పోర్ట్స్, అతిథుల సౌకర్యార్థం నిర్మించే బ్లాక్ జీం3 తరహాలో రూపుదిద్దుకోనుంది. 2.05 లక్షల చదరపు అడుగుల బిల్టప్ ఏరియాలో, బేస్‌మెంట్‌తో కలిపి మొత్తం బిల్టప్ ఏరియా 2.48 లక్షల చదరపు అడుగులుగా ఉంటుంది. అకాడమీలో ఒకేసారి 120 మంది ట్రైనీ



న్యాయమూర్తులకు శిక్షణ ఇవ్వగల సామర్థ్యంతో పాటు 60 మంది ఫ్యాకల్టీ, ఇతర సిబ్బందికి వసతులు కల్పించేలా భవన నిర్మాణం చేస్తున్నారు.

**బిల్డింగ్ లేఅవుట్ వివరాలు**

అకడమిక్ బ్లాక్‌లో 500 సీట్ల సామర్థ్యంతో ఆడిటోరియం, 120 సీట్లతో సెమినార్ హాల్, 70 సీట్లతో తరగతి గదులు, 70 సీట్లతో నమూనా కోర్ట్ హాల్, 50 సీట్లతో కంప్యూటర్ ల్యాబ్, 60 సీట్లతో ఫోరెన్సిక్ ల్యాబ్, 48 సీట్లతో గ్రంథాలయం, రీడింగ్ రూమ్ నిర్మించనున్నారు.

న్యాయాధికారులు, ట్రైనీ న్యాయమూర్తులు, శిక్షణార్థుల నివాసం కోసం జీం8 అంతస్తులతో అకాడమీ హాస్టల్ బ్లాక్ నిర్మించనున్నారు.

ఇండోర్ స్పోర్ట్స్, రిక్రియేషన్ బ్లాక్‌లో 108 సీట్ల డైనింగ్ హాల్, 10 సీట్ల వీఐపీ డైనింగ్ హాల్, పూర్తి సదుపాయాలతో కిచెన్, స్క్వాష్ కోర్ట్, జిమ్, ధ్యానం, యోగా కోసం ప్రత్యేకహాల్, టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ కోర్టులు, మల్టీపర్పస్ హాల్ నిర్మిస్తున్నారు. అదనంగా స్విమ్మింగ్ పూల్, డ్రైవర్లకు డార్మిటరీ, సిబ్బందికి వసతిగృహాలు నిర్మించనున్నారు. శిక్షణ, నివాసం, క్రీడలు, విశ్రాంతి వంటి అన్ని అవసరాలనూ ఒకే ప్రాంగణంలో కల్పించేలా ఈ అకాడమీ రూపుదిద్దుకోనుంది. న్యాయమూర్తులకు ఉన్నతస్థాయి శిక్షణ అందించడంతో పాటు న్యాయవ్యవస్థ సామర్థ్యాన్ని పెంచే కేంద్రంగా ఏర్పాటుకానుంది.

**2) అతిథి గృహం, క్లబ్ ప్రత్యేకతలు**

రాజధాని అమరావతిలో న్యాయమూర్తుల కోసం ఆధునిక సౌకర్యాలతో ప్రత్యేక అతిథి గృహం, క్లబ్ నిర్మించనున్నారు. హైకోర్టుకు సమీపంలో, సెంట్రల్ పార్క్ పక్కన సీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ రూపుదిద్దుకోనుంది. సుమారు 6,300 చదరపు గజాల విస్తీర్ణంలో ఈ నిర్మాణం జరగనుంది. రాష్ట్ర ప్రభుత్వం రూ.69 కోట్లకు పరిపాలనా అనుమతి ఇచ్చింది.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు భవనం నుంచి 1.2 కిలోమీటర్ల దూరంలోనే ఈ ప్రాంగణాన్ని నిర్మిస్తున్నారు.

**3) నివాస గృహాల సౌకర్యాలివే**

హైకోర్టు న్యాయమూర్తుల కోసం మొత్తం 36 నివాస గృహాలను అత్యాధునిక సౌకర్యాలతో నిర్మిస్తున్నారు. ఇప్పటికే కొన్ని పూర్తయ్యాయి. పచ్చదనానికి కేటాయించిన స్థలంతో ఒక్కో బంగ్లా 18వేల చదరపు అడుగులు ఉంటుంది. జీం1 అంతస్తులతో నిర్మించిన ఈ భవనంలో నాలుగు పడక గదులు, ఒక ఆఫీసు రూమ్, డ్రాయింగ్ హాల్, డైనింగ్ ఏరియా, లాంజ్, అధునాతన కిచెన్, ఆటో సెన్సార్ విద్యుత్ కనెక్షన్, జిమ్ రూమ్, మల్టీ పర్పస్ హాల్, దేవుడి గది ఉన్నాయి. భవనానికి వెలుపల సర్వెంట్ రూమ్, సెక్యూరిటీ గది ఉన్నాయి.

# విజయవంతంగా ఫార్మర్ టూ కంజ్యూమర్





విజయవాడ, స్వర్ణసాగరం

వన్ ఎర్త్ వన్ లైఫ్ (టెర్రస్ గార్డెన్ గ్రూప్), విజయవాడ నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద నిర్వహించిన "ఫార్మర్ టూ కంజ్యూమర్" కార్యక్రమం విజయవంతంగా జరిగింది. "ఆరోగ్యకరమైన ఆహారం.. ఆరోగ్యకరమైన జీవితం" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రసాయన రహిత, సేంద్రియంగా పండించిన కూరగాయలు, ఆకుకూరలను నేరుగా రైతుల నుండి వినియోగదారులకు అందుబాటు ధరల్లో విక్రయించబడింది. మధ్యవర్తులు లేకుండా రైతు–వినియోగదారుల మధ్య నేరుగా సంబంధం కల్పించడం ద్వారా రైతులకు న్యాయమైన ధరలు లభించగా, నగర ప్రజలకు తాజా, ఆరోగ్యకరమైన కూరగాయలు అందాయి. ఈ కార్యక్రమానికి ఉదయం నుంచే ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ముఖ్యంగా ఉదయాన్నే వాకింగ్‌కు వచ్చేవారు, పరిసర ప్రాంతాల నివాసితులు సేంద్రియ ఉత్పత్తులను ఆసక్తిగా కొనుగోలు చేశారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే ఈ ప్రయత్నం ప్రశంసనీయం అయింది. మిద్దె తోటలను ప్రోత్సహించేందుకు వంగ, బంతి నారులను ఉచితంగా పంపిణీ చేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పౌరులు ఎంతో ఆసక్తిగా నారులను స్వీకరించి తమ ఇళ్లలో తోటలు పెంచాలని సంకల్పించారు. ఈ సందర్భంగా సంస్థ అడ్మిన్ లీలా కుమారి ఏలూరి మాట్లాడుతూ, "రైతు నుంచి నేరుగా వినియోగదారుడికి సేంద్రియ ఉత్పత్తులు అందించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే మా లక్ష్యం" అని తెలిపారు. శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ, "రైతులకు న్యాయమైన ధర లభించాలి, నగర ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందాలి అనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు విజయ్, అడుసుమిల్లి శశి, మద్దిరాల కమలాకరరావు, హారతి, పాలడుగు సురేష్, బలుగురి మాధవి, వసంత, వెంకటేష్, రైతులు శివయ్య, గురుప్రసాద్ పాల్గొన్నారు.

## పేలుడు ఘటనకు బాధ్యులందరిపైనా చర్యలు

-మొదటిపేజీ తరువాయి

రూ.20లక్షల సాయం, ఇళ్లు లేనివారికి ఇళ్లు నిర్మించి ఇస్తాం. తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను చదివించే బాధ్యత తీసుకుంటాం' అని కాకినాడ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నారాయణ అన్నారు. పర్యటనలో కలెక్టర్ షాన్‌మోహన్, ఐజీ అశోక్‌కుమార్, ఎస్పీ బిందుమాదవ్ తదితరులు పాల్గొన్నారు. 'ఈ బాణసంచా వ్యాపారంలో స్థానిక వైకాపా నేత పెట్టుబడులు ఉన్నట్లు కొంతమంది చెబుతున్నారు. ఇదివరకు వీరిద్దరూ కలిసి వ్యాపారం చేశారు. అప్పుడూ ప్రమాదం జరిగి ఆ నాయకుడు జైలుకు వెళ్లారు. పేలుడు జరిగిన ప్రాంతంలో మాజీ సీఎం జగన్ కరపత్రాలు ఎక్కువ కనిపిస్తుండడం అనుమానాలకు తావిస్తుంది. వైకాపా నేతల లింకులపైనా విచారణ చేయిస్తాం' అని హోంమంత్రి అన్నారు.

**చెక్కుల పంపిణీ..**

పేలుడులో చనిపోయినవారి ఇళ్లకు వెళ్లి పరిహారం చెక్కులను మంత్రులు అందించారు. 20 కుటుంబాలకు రూ.20 లక్షల చొప్పున రూ.4కోట్ల పరిహారాన్ని అందజేసి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్, ఎంపీలు సానా సతీశ్‌బాబు, ఉదయ్‌శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ రైతు దీని గురించి ప్రశ్నించాలి

-మొదటిపేజీ తరువాయి

ఎత్తును 45.78 అడుగులు నిర్మిస్తుంటే.. చంద్రబాబు వచ్చి దాన్ని 41 అడుగులకు కుదించారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఎత్తు కుదిస్తుంటే చంద్రబాబు కిమ్మనలేదన్నారు. ప్రతీ రైతు దీని గురించి ప్రశ్నించాలి.. ప్రతీ ఇంట్లో చర్చ జరగాలి.. ఇది రాజకీయ సమస్య కాదని సజ్జల తెలిపారు. 'మన హక్కును మనం రక్షించుకునేందుకు చేస్తున్న పోరాటం ఇది. ప్రతి ఒక్కరూ కింది స్థాయి టీడీపీ నాయకుడి నుంచి చంద్రబాబు వరకూ వారిని ప్రశ్నించాలి. కూటమిలో సభ్యులైన జనసేన, బీజేపీ నాయకులను సైతం ప్రశ్నించాలి. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను చంద్రబాబు వెంటనే మొదలు పెట్టాలి. పక్క రాష్ట్రం అక్రమంగా నిర్మిస్తున్న ప్రాజెక్టులను చట్టపరంగా అడ్డుకోవాలి. అడ్డగోలుగా కడుతున్న ప్రాజెక్టులను ఆపించే ప్రయత్నం చేయాలి. కేంద్రంలో భాగస్వామిగా ఉంటే అదనంగా తీసుకురావాల్సింది పోయి...ఉన్నవాటిని కట్ చేస్తున్నారు. వైఎస్ జగన్ ఆనాడు కేంద్రంలో భాగస్వామి కాకపోయినా పోలవరాన్ని 45 మీటర్లకు నిర్మిస్తే..భాగస్వామిగా ఉండి చంద్రబాబు 41 మీటర్లకు కుదించేందుకు ఒప్పుకోవడం దారుణం. చంద్రబాబు 2014--19 మధ్య పోలవరం ఎత్తు తగ్గించే ప్రయత్నం చేస్తే.. జగన్ వచ్చాక పోరాడి నిధులు సాధించి 45 మీటర్ల మేర పనిచేశారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడాన్ని వదిలేసి..ఎప్పుడో దశాబ్దాలు పట్టే ప్రాజెక్టుల గురించి మాట్లాడుతున్నారు. మా పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ ముందుచూపుతో చేపట్టిన ప్రాజెక్టు రాయలసీమ లిఫ్ట్..దాన్ని నిలబెట్టుకోవడం తక్షణ కర్తవ్యం. రాష్ట్ర రైతాంగంపై చంద్రబాబు కొట్టబోతున్న దెబ్బ ఎంత నష్టాన్ని చేకూరుస్తుందో ప్రజలు గమనించాలి. పక్క రాష్ట్రాలు అడ్డగోలు ప్రాజెక్టులు కడుతుంటే ఎందుకు నోరు మెదపడం లేదో అర్థం కావడం లేదు. కనీసం ఖండించడమో.. అసెంబ్లీలో తీర్మానం చేయడానికి కూడా ఉపక్రమించడం లేదు. రాయలసీమ లిఫ్ట్ కోసం ప్రజలందరూ భాగస్వామ్యులయ్యేలా మేం ముందుకు అడుగులు వేస్తాం. ఆ దిశగా నేడు గ్రేటర్ రాయలసీమ నేతలమంతా సమావేశమయ్యాం. ప్రజల్లో చైతన్యం పెంచి...వారిని కూడా ఉద్యమంలోకి తీసుకురావాలని నిర్ణయించాం. కలిసి వచ్చే పార్టీలు, ప్రజా సంఘాలన్నిటిని కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని రూపకల్పన చేస్తాం. ప్రతి గ్రామంలో, ప్రతి ఇంట్లో చంద్రబాబు ద్రోహంపై చర్చ జరిగేలా చైతన్యవంతులను చేస్తాం. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం టీడీపీ, కూటమి నేతలపై ఒత్తిడి తీసుకొస్తాం. కళాశాలలు, యూనివర్సిటీల్లోనూ యువతలో చర్చ జరిగే దిశగా ప్రయత్నాలు చేస్తున్నాం. భవిష్యత్తులో మా పార్టీ అధినేత వైఎస్ జగన్ కూడా ఉద్యమంలో పాల్గొంటారు. ఇది రాజకీయ అంశం కాదు...అందరం కలిసి పోరాడదాం' అని సజ్జల స్పష్టం చేశారు.

## అరుదైన భూమిను జాబితా చేస్తున్న ఆంధ్రప్రదేశ్

స్వర్ణసాగరం విజయవాడ

ఆంధ్రప్రదేశ్ తన విస్తారమైన బీచ్ ఇసుక నిల్వల ఆర్థిక సామర్థ్యాన్ని అన్‌లాక్ చేయడం ద్వారా అరుదైన భూమి, టైటానియం ఆధారిత ఖనిజాలలోకి వ్యూహాత్మక ప్రవేశాన్ని సిద్ధం చేస్తోంది. ఇది చైనా ఆధిపత్య ప్రపంచ సరఫరా గొలుసులపై భారతదేశం ఆధారపడటాన్ని తగ్గించడం, రాష్ట్ర తీరప్రాంతంలో కొత్త దిగువ తయారీ కేంద్రాన్ని సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్న చర్య. ప్రభుత్వ–మైనింగ్ ప్రధాన ఏపీఎండీసీ వివరణాత్మక ప్రదర్శన ప్రకారం, ఆంధ్రప్రదేశ్ భారతదేశంలో రెండవ అత్యధిక బీచ్ ఇసుక ఖనిజ నిల్వలను కలిగి ఉంది. ఇది జాతీయ వనరులలో దాదాపు 25 శాతం వాటాను కలిగి ఉంది. ముఖ్యంగా ఇల్మెనైట్, రూటిల్, జిర్కాన్, మోనాజైట్ యొక్క అధిక సాంద్రతలతో.. చివరిది అరుదైన భూమి మూలకాల కీలక వనరు. బీచ్ ఇసుక ఖనిజాలు పెయింట్స్, ఏరోస్పేస్ భాగాల నుండి విద్యుత్ వాహనాలు, విండ్ టర్బైన్లలో ఉపయోగించే అణు ఇంధనం, శాశ్వత అయస్కాంతాల వరకు అధిక విలువైన పరిశ్రమల శ్రేణిలో కీలకమైన ఇన్‌పుట్‌లు. ఇల్మెనైట్, రూటైల్‌లను టైటానియం డయాక్సైడ్ పిగ్మెంట్, టైటానియం లోహంగా ప్రాసెస్ చేస్తారు. అయితే మోనాజైట్ ఎలక్ట్రానిక్స్, క్లీన్ ఎనర్జీ టెక్నాలజీలకు అవసరమైన అరుదైన ఎర్త్ ఆక్సైడ్‌లను ఉత్పత్తి చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ ఈ చర్య తీసుకున్న సమయం వ్యూహాత్మకమైనది. చైనా ప్రస్తుతం ప్రపంచ టైటానియం ఖనిజ ఉత్పత్తిలో సగానికి పైగా ఆధిపత్యం చెలాయిస్తోంది. అరుదైన ఎర్త్ ప్రాసెసింగ్ సామర్థ్యంలో 90 శాతానికి పైగా నియంత్రిస్తుంది. ఇది భారతదేశం వంటి దిగుమతి చేసుకునే దేశాలకు గణనీయమైన సరఫరా దుర్బలత్వాలను సృష్టిస్తుంది. భారతదేశం ఇప్పటికే దాని టైటానియం డయాక్సైడ్ పిగ్మెంట్ అవసరాలలో 75 శాతానికి పైగా దిగుమతి చేసుకుంటుంది. ప్రపంచంలోనే అతిపెద్ద టైటానియం ఖనిజ నిల్వలు ఉన్నప్పటికీ దాదాపు మూడింట రెండు వంతులు చైనా నుండి తీసుకోబడ్డాయి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి, ఎపిఎండీసీ ఇప్పటికే శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, కాకినాడ, కృష్ణ వంటి తీరప్రాంత జిల్లాల్లో 10 ప్రధాన బీచ్ ఇసుక నిక్షేపాలకు అనుమతులను పొందింది. ఇవి వేల హెక్టార్లను కలిగి ఉన్నాయి మరియు పదిలక్షల టన్నుల భారీ ఖనిజ నిల్వలను కలిగి ఉన్నాయి. అనేక అదనపు బ్లాక్‌లు అభివృద్ధిలో, అధునాతన క్లియరెన్స్ దశల్లో ఉన్నాయి. రాష్ట్రంలో 330 మిలియన్ టన్నులకు పైగా కార్గో సామర్థ్యంతో ఆరు కార్యాచరణ ఓడరేవులు, వైజాగ్–చెన్నై పారిశ్రామిక కారిడార్ వంటి పారిశ్రామిక కారిడార్‌లను విస్తరిస్తోంది. ఖనిజాలు అధికంగా ఉన్న తీరప్రాంత బెల్ట్‌ల సమీపంలో బలమైన లాజిస్టిక్స్, విద్యుత్ మౌలిక సదుపాయాలు ఉన్నాయి. ఈ సామీప్యత భారీ ఖనిజ ప్రాసెసింగ్ ప్లాంట్లు, వర్ణద్రవ్యం సౌకర్యాలు, టైటానియం మెటల్ యూనిట్లు, అరుదైన భూమి శుద్ధి సమూహాలను ముడి పదార్థాల వనరులకు దగ్గరగా ఉంచడానికి అనుమతిస్తుంది, లాజిస్టిక్స్ ఖర్చులను బాగా తగ్గిస్తుంది. పరిశ్రమ విశ్లేషకులు చెబుతున్న దాని ప్రకారం ఆంధ్రప్రదేశ్ బీచ్ ఇసుక వ్యూహం, క్లీన్ ఎనర్జీ, రక్షణ కార్యక్రమాల కింద కీలకమైన ఖనిజ భద్రత, దేశీయ తయారీ కోసం భారతదేశ విస్తృత ప్రోత్సాహంతో దగ్గరగా ఉంటుంది. ఫలితంగా, ఆంధ్రప్రదేశ్ తన తీరప్రాంతాన్ని మైనింగ్ బెల్ట్‌గా మాత్రమే కాకుండా, భారతదేశ తదుపరి పారిశ్రామిక వృద్ధికి శక్తినిచ్చే వ్యూహాత్మక పదార్థాల కారిడార్‌గా ఉంచుతోంది.

## భారతీయుల డీఎన్‌ఏలోనే మధ్యవర్తిత్వం



-మొదటిపేజీ తరువాయి

మారినందుకు సంతోషంగా ఉంది.

శ్రీకృష్ణుడు మొదటి కోడిఫైడ్ మీడియేటర్ (లిఖితపూర్వక నిబంధనలు పాటించిన మధ్యవర్తి).. రెండువర్గాల మధ్య శాంతి కోసం ప్రయత్నించారు. ఆయన రాయబారం విఫలమై మహాభారత యుద్ధం జరిగింది.

**న్యాయవ్యవస్థలో కేసుల భారం..**

న్యాయవ్యవస్థలో కేసుల భారం అధికంగా ఉంది. ఎన్నో రకాల కారణాలతో ప్రజలు న్యాయస్థానాలకు వస్తున్నారు. దీంతో నిర్ణీత సమయంలో పరిష్కారం సాధ్యం కాకపోవచ్చు.

2023 మీడియేషన్ చట్టం ఆమోదం పొందడం సంతోషించదగిన అంశం. దానికి చట్టబద్ధత ఏర్పడింది. మీడియేషన్ ద్వారా ఏదైనా ఒప్పందం జరిగితే అది కోర్టు డిక్రీగా అమలు చేస్తారు. మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహించడానికి ఇది దోహదపడుతుంది.

**ఎక్కువమంది ఆదరణ పొందేలా చేయాలంటే**

మధ్యవర్తిత్వం ఎక్కువమంది ఆదరణ పొందాలంటే మూడు అంశాలపై ఆధారపడి ఉంటుంది.

నమ్మకం: వివాదంలో ఉన్న పార్టీలు మధ్యవర్తిపై నమ్మకం, విశ్వాసం కలిగి ఉండాలి. ఎవరిని మధ్యవర్తిగా నియమించినా..ఆయనపై గౌరవం, విశ్వాసం చూపాలి.

వ్యవస్థపై విశ్వాసం: మన దేశంలో సాధారణ ప్రజలు ఇప్పటికీ న్యాయవ్యవస్థను అత్యంత నమ్మకమైన, విశ్వసనీయమైనదిగా భావిస్తారు. అందుకే న్యాయవ్యవస్థ ద్వారా మధ్యవర్తి నియమితుడైతే.. పార్టీలు విశ్వసిస్తాయి.

ఒప్పందం అమలు: ఇదెంతో ముఖ్యమైనది. పార్టీలు ఒప్పందం చేసుకున్నాక అందులోని నిబంధనలు, షరతులు కచ్చితంగా అమలు చేయాలి.

**ఇతర దేశాల్లోనూ మధ్యవర్తిత్వానికి ఆదరణ**

మధ్యవర్తిత్వం ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందుతోంది. కౌలాలంపూర్‌లో అంతర్జాతీయ మధ్యవర్తిత్వ కేంద్రం ప్రారంభానికి వెళ్లాను. అక్కడి బార్ అసోసియేషన్ ఎంతో చురుగ్గా వ్యవహరించడం చూశాను. అంతర్జాతీయ మీడియేషన్ సెంటర్ ఏర్పాటుతో పాటు.. ప్రపంచవ్యాప్త వివాదాలు, స్టార్టప్‌లు, వాణిజ్య సంస్థల్ని ఆకర్షిస్తూ.. మధ్యవర్తిత్వ వేదిక ద్వారా సామరస్యంగా పరిష్కరించేందుకు కృషిచేస్తున్నారు. పలు దేశాల్లోనూ ఇలాంటి ప్రయత్నాలు చూశాను. మన దేశంలోనూ మధ్యవర్తిత్వాన్ని ప్రజాదరణ పొందేలా చేయాలని జాతీయ న్యాయసేవల సంస్థ ఎగ్జిక్యూటివ్ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించినప్పుడే నిర్ణయించుకున్నా. 'మీడియేషన్ ఫర్ నేషన్'పిలుపు ఇచ్చా.

**అమరావతి రైతుల్ని ఒప్పించడమే ఉదాహరణ**

ఏపీలో మధ్యవర్తులకు గౌరవ వేతన సమస్య పరిష్కారమే దీనికి ఉదాహరణ. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి గౌరవవేతనం చాలడం లేదని, పెంపు విషయాన్ని ముఖ్యమంత్రితో మాట్లాడారు. ఆయన వెంటనే అంగీకరించారు. ఇది మీ (మధ్యవర్తుల) రాష్ట్రంలో మధ్యవర్తిత్వానికి దక్కిన గౌరవం. అమరావతి రాజధాని నిర్మాణానికి భూసమీకరణ పథకం కింద భూములిచ్చేందుకు రైతుల్ని సీఎం చంద్రబాబు ఒప్పించడం, వారు దానికి అంగీకరించడం.. మధ్యవర్తిత్వానికి మరో ఉదాహరణ.

**ప్రపంచపటంలోకి అమరావతి**

భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి భవిష్య నగరంగా ప్రపంచపటంలో చేరుతోంది. విశాఖపట్నం, ఇతర నగరాలకూ వాణిజ్యసంస్థలు వస్తున్నాయి. దీంతో వివాదాలు సహజంగానే వస్తాయి. ప్రతి వివాదాన్ని పరిష్కరించడానికి సంప్రదాయ కోర్టు తప్పనిసరి కాదు. ఆర్బిట్రేషన్ కూడా మరో వివాద పరిష్కారమార్గం. కానీ ప్రతి వాణిజ్య వివాదాన్ని ఆర్బిట్రేషన్ ద్వారా పరిష్కరించాలని కాదు. మధ్యవర్తిత్వం అయితే తక్కువ సమయం, తక్కువ ఖర్చు, అత్యంత సామరస్యంగా పరిష్కారం లభిస్తుంది. అందుకే వాణిజ్య సంస్థల వారు, పారిశ్రామివేత్తలు దీన్ని అనుసరిస్తున్నారు.

# "తోటపల్లి గూడూరు ఆర్టీసీ బస్టాండుకు అన్ని హంగులు"





## ప్రయాణికులకు హామీ ఇచ్చిన జోనల్ చైర్మన్ "సన్నపరెడ్డి"

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మార్చ్ 1

ఎంతోకాలంగా నిరుపయోగంగా ఉన్న తోటపల్లి గూడూరు ఆర్ టీ సి బస్టాండ్ కు పూర్వవైభవం తెచ్చేలా ప్రయాణికులకు అన్ని హంగులు కల్పిస్తామని ఆ సంస్థ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి ప్రయాణికులకు హామీ ఇచ్చారు. ఆదివారం ఆర్ టి సి రెండవ డిపో అధికారులతో కలిసి బస్టాండును పరిశీలించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు సంస్థ సమన్వయంతో బస్టాండ్ ను ఆధునీకరించి మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో దూరదృష్టితో ఇచ్చిన హామీ మేరకు మహిళల కోసం స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత ప్రయాణం కల్పించడం జరిగిందన్నారు. పాత బస్సుల స్థానంలో కొత్తగా 1480 బస్సులను అదేవిధంగా 1300 విద్యుత్ బస్సులను పర్యావరణ రక్షణ దృష్ట్యా 800 సి ఎన్ జి బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఆర్ టిసి సిబ్బంది కొరత ఉండడంతో రిక్రూట్మెంట్ చేయడం జరుగుతుందన్నారు ప్రజలు సంస్థకు సహకరించి సేవలను వినియోగించుకోవాలని కోరారు. జోనల్ చైర్మన్ తో పాటు డిప్యూటీ సిటిఎం రమేష్ డిపో మేనేజర్ శ్రీధర్ ఉన్నారు

# ఇఫ్కో కిసాన్ సెజ్ లో పారిశ్రామిక జాతర

## ఇథనాల్ ప్లాంట్ తో రైతుల 30 ఏళ్ల కల సాకారం...

కోవూరు, స్వర్ణ సాగరం, మర్చి 1:

నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గంలో పారిశ్రామిక విప్లవానికి అడుగులు పడ్డాయి..కొడవలూరు మండలం రేగడిచెలిక వద్ద ఉన్న ఇఫ్కో కిసాన్ సెజ్ లో గాయత్రి రెన్యువల్ ఎనర్జీ ఇథనాల్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ చారిత్రాత్మక ఘట్టంలో రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర కూడా పాల్గొని శిలాఫలకాన్ని ఆవిష్కరించారు...

**వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కృషితో పరిశ్రమల రాక..**ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, కిసాన్ సెజ్ కోసం మూడు దశాబ్దాల క్రితం భూములిచ్చిన రైతుల నిరీక్షణకు నేటితో తెరపడిందన్నారు...

వ్యక్తిగత చొరవ: ఢిల్లీలోని ఇఫ్కో ప్రధాన కార్యాలయంలో చైర్మన్ దిలీప్ సింఘానియాతో పలుమార్లు జరిపిన చర్చల ఫలితంగానే ఈ పరిశ్రమ ఏర్పాటైందని ఆయన వివరించారు.

**భారీ పెట్టుబడి:** 260 కోట్ల రూపాయలు తో పెట్టుబడితో ఏర్పాటు కానున్న ఈ ప్లాంట్ ద్వారా సుమారు 700 మందికి ఉపాధి లభిస్తుందని, కిసాన్ సెజ్ లో మరిన్ని పరిశ్రమలు తెచ్చేందుకు కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు.

**యువతకు ఉపాధి -- రైతులకు భరోసా: ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**





కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ, ఇథనాల్ ప్లాంట్ శంకుస్థాపనతో నియోజకవర్గ అభివృద్ధిలో సువర్ణ అధ్యాయం మొదలైందని హర్షం వ్యక్తం చేశారు.

?రైతులకు మేలు: ప్లాంట్ నిర్వహణకు ఏడాదికి 1.50 లక్షల టన్నుల ధాన్యం అవసరమని, దీనివల్ల రైతులకు గిట్టుబాటు ధరతో పాటు ఆర్థిక అభివృద్ధి కలుగుతుందని తెలిపారు.

**కూటమి ప్రభుత్వం హామీ:** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం కిసాన్ సెజ్ లో పరిశ్రమలు తీసుకువచ్చామని, స్థానిక యువతకు ఉపాధి కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు..

**పాల్గొన్న ఇతర ప్రముఖుల ఉత్సాహం**

రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో పొరుగు రాష్ట్రం నుంచి ఈ ప్రాజెక్టును నెల్లూరుకు తీసుకువచ్చారని తెలిపారు. ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ, విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా స్థానిక యువతకు పారిశ్రామిక శిక్షణ ఇస్తామన్నారు.

**పాల్గొన్న వారు:**ఈ కార్యక్రమంలో ఇఫ్కో కిసాన్ సెజ్ సీఈఓ సుధాకర్, గాయత్రి రెన్యువల్ ఎనర్జీ చైర్మన్ శ్రీనివాసరావు, సాయి మరియు ఇతర జిల్లా అధికారులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# మత్స్య కళాశాల జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్




ముత్తుకూరు.. స్వర్ణ సాగరం

మత్స్య కళాశాల ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ ఈ నెల 25 నుండి మార్చి 3 వరకు జరగనున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా బ్రహ్మదేవం గ్రామంలో ఐదవరోజు మత్స్యకళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల అసోసియేట్ డీన్ డా॥ కె. ధనపాల్ మాట్లాడుతూ తక్కువ ధరలో అధిక పోషక విలువలతో లభించే చేపలు సమతుల్య ఆహారంలో ముఖ్య భాగమని తెలియజేశారు. అలాగే చేపల వినియోగం ప్రాముఖ్యతపై అవగాహన కలిగి ఉండడం అవసరమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రొఫెసర్ డా॥ బి. దయాకర్ చేపలలో ఉన్న ప్రోటీన్, ఒమెగా-3-ఫ్యాటీ ఆమ్లాలు, విటమిన్లు మరియు ఖనిజాల ప్రయోజనాల గురించి గ్రామస్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గ్రామ వీధులలో ర్యాలీ నిర్వహించి, చేపలను ఆహారంలో చేర్చుకుంటే వచ్చే లాభాలను తెలియజేశారు. శుభ్రత, సురక్షితంగా చేపలను నిల్వచేయడం మరియు వండే విధానాలపై కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డా॥ కె. త్రివేణి మాట్లాడుతూ గర్భిణీలకు, మరియు పిల్లలకు ఆరోగ్యానికి మేలు చేస్తుందని, అందుకు అందరూ చేపలను ఆహారంగా తీసుకోవాలని సూచించారు. "చేపలు తినండి - ఆరోగ్యంగా ఉండండి" వంటి నినాదాలతో ర్యాలీని విజయవంతంగా పూర్తి చేశారు.

# పత్రికా ప్రపంచానికి సారధి వారధి నారద మహర్షి

## సాహితీ సుధా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాత్రికేయులకు సన్మానం





తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం మార్చి 1

పత్రికా ప్రపంచానికి సారధి వారధి బ్రహ్మర్షి నారద మహాముని అని వక్తలు పేర్కొన్నారు. మండలంలోని పేదూరు శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఆదివారం సాహితీ సుధా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాత్రికేయులను సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తలు మాట్లాడుతూ బ్రహ్మ మానస పుత్రుడైన నారద మహర్షి దేవతలకు ఆరాధ్యునిగా రాక్షసులకు దేవతలకు సంధానకర్తగా ముల్లోకాలు తిరుగుతూ తన మధురసంగీత వీణా గానామృతంతోఅలరించిన మహోన్నత వ్యక్తిగా పేర్కొన్నారు. సకల శాస్త్రపారంగతునిగాహరి భక్తునిగా అన్ని యుగాలలో తనకంటూ ప్రత్యేకత సాధించినట్లు వారు వివరించారునేటి పత్రికా ప్రపంచానికి ఆదర్శ వ్యక్తిగా చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో సాహితీ సంస్థ ప్రతినిధి చంద్రశేఖర్ సీనియర్ జర్నలిస్టులు మాధవరావుకామేశ్వరరావు నరసింహం కృష్ణ సాగర్ మీడియా మిత్రులు పాల్గొన్నారు

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# గాంధీజీ ఆశ్రమంలో సర్వమత ప్రార్థనలు






ఇందుకూరుపేట స్వర్ణ సాగరం మార్చి 1

మండలంలోనిపల్లిపాడు పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో ఆదివారంసర్వమత ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఆశ్రమ కమిటీ సభ్యులు గణేశం దయాకర్ రెడ్డి మహాత్మా గాంధీ విగ్రహానికి ఖాదీ వస్త్రము నూలుమాల సమర్పించారు అదేవిధంగా ఆశ్రమ స్థల దాత పో ణ కాకనకమ్మ విగ్రహానికి పట్టు వస్త్రము మరియు నూలుమాల సమర్పించారు. అనంతరం స్కూల్ విద్యార్థులకు గణేశం దయాకర్ రెడ్డి పెన్నులు ఇచ్చారు. అనంతరం కమిటీ సభ్యులు గంపల మంజుల మహాత్మా గాంధీ ఆశయాల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ మనోజ్ గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డక్కిలి అంబేద్కర్ గురుకుల పాఠశాల ఎంట్రన్స్ ఎగ్జామ్స్

స్వర్ణ సగరం డక్కిలి ( మార్చ్ 01)





తిరుపతి జిల్లా డక్కిలి మండలం అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల నందు ఈరోజు 5 వ తరగతి మరియు ఇంటర్మీడియట్ బాలికలకు ఎంట్రన్స్ పరీక్షలు సందర్భంగా వచ్చిన విద్యార్థులకు వాళ్ల తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ స్వర్ణలత వైస్ ప్రిన్సిపాల్ నాగమణి మరియు చైర్మన్ తెలుగుదేశం పార్టీ నాయకులు సర్వేపల్లి రత్నయ్య ఆధ్వర్యంలో ఎండలు దృశ్య చల్లటి మజ్జిగ మంచినీళ్ళు లను సరఫరా చేయడం జరిగింది ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ స్వర్ణలత మరియు వైస్ ప్రిన్సిపాల్ నాగమణి లు మాట్లాడుతూ ఈ పరీక్షలకు రాయడానికి వచ్చిన విద్యార్థులకు పరీక్ష బాగా రాయాలని వచ్చిన వారందరూ జాగ్రత్తగా ఇంటికి వెళ్లాలని తెలిపారు చైర్మన్ టిడిపి నాయకులు సర్వేపల్లి రత్నయ్య మాట్లాడుతూ పరీక్షా రాయడానికి వచ్చిన విద్యార్థులందరూ పరీక్ష బాగా రాయాలని అలాగే మంచి మార్కులతో పాస్ అవ్వాలని విద్యార్థులను తీసుకొచ్చిన తల్లిదండ్రులకు పిల్లలందరినీ జాగ్రత్తగా ఇంటికి తీసుకొని వెళ్లాలని ఆడపిల్లలు చదివే ఇంటికి వెలుగని అందువల్ల వాళ్లని బాగా చదివించి మంచి స్థాయికి తీసుకురావాలని వచ్చిన తల్లిదండ్రులకు రత్నయ్య తెలియజేశారు.

# గణనాధుని సేవలో కర్ణాటక రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పాటిల్

కాణిపాకం, స్వర్ణ సాగరం మార్చ్ 1



కాణిపాక స్వామివారి దర్శించుకున్న కర్ణాటక రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ బి ఎస్ పాటిల్. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్న కర్ణాటక రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ బి.ఎస్. పాటిల్ , కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ సూపర్డెంట్ వాసు, ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, కాణిపాకం ఎస్.ఐ నరసింహులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జనసేన సభ్యత్వ నమోదు ప్రారంభం.

## ప్రారంభించిన అధ్యక్షులు పెనుబాక ప్రసాద్.

మనుబోలు, స్వర్ణసాగరం

స్థానిక హైవే సర్కిల్ వద్ద జనసేన పార్టీ అధ్యక్షులు. ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన,ఉద్యమి( క్రియాశీలక సభ్యత్వాల ) నమోదు కార్యక్రమాన్ని మనుబోలు మండల జనసేన పార్టీ అధ్యక్షులు పెనుబాక ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో జనసేన పార్టీలో కొత్తగా సభ్యత్వం తీసుకుంటున్న వారికి రెన్యువల్ చేయించుకుంటున్న వారికి సభ్యత్వం చేయడం జరిగింది. ఈ ఉద్యమి ముఖ్య ఉద్దేశం పవన్ కళ్యాణ్ గ ఆలోచన విధానానికి నిదర్శనం పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకి నేనున్నానన్న ఆర్థిక భరోసా ఇస్తూ ప్రమాదవశాత్తు ఏదైనా సంఘటన జరిగితే ఐదు లక్షల ప్రమాద భీమాని ఈరోజు ఉద్యమి అనే కార్యక్రమాన్ని కొత్తగా నామరూపం ఏర్పరిచి ఫిబ్రవరి 26వ తేదీ నుంచి ప్రారంభించడం జరిగింది. రాష్ట్ర మొత్తం ఒక పండగ వాతావరణంలా ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఎంతో కష్టపడి ఈ కార్యక్రమాన్ని ముందుకు నడిపిస్తున్నారు. అదే విధంగా నెల్లూరు జిల్లా వ్యాప్తంగా లక్ష పైచిలుకు సభ్యత్వ నమోదులు చేయాలని గట్టి సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ఆదివారం మనుబోలు మండలంలో ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. పధాన కార్యదర్శి ఎస్. కె. ఖాదర్ వల్లి.సాగు నీటి మెంబర్ పెనుబాకమహేష్. జనసేన సోషల్ మీ డియా కోఆర్డనేటర్లు. జకీర్. కోటేశ్వర్ రెడ్డి.కార్యదర్శులు కొమ రాలశ్రీకాంత్ గుండుపాక ఉదయ్. సతీష్ (పిడూరు పాలెం )శీన య్య (పిడూరు )శ్రీనివాసులు. కిరణ్ చాంద్ బాషా (వీరంపల్లి )పాల్గొన్నారు.



# ఘనంగా ఎస్ ఎస్ ఆర్ నాయుడు 54వ జన్మదిన వేడుకలు




స్వర్ణ సగరం డక్కిలి(మార్చ్ 01)

తిరుపతి జిల్లా .వెంకటగిరి నియోజకవర్గ కన్వీనర్ ఎస్.ఎస్.ఆర్. నాయుడు (54వ )పుట్టినరోజు సందర్భంగా, వెంకటగిరి నియోజకవర్గ అన్ని మండలాలు నాయకులు కార్యకర్తలు వెంకటగిరి బిజెపి కార్యాలయము చేరుకోవడం జరిగింది,అనంతరం బాణాసంచా కాల్చి ఎస్.ఎస్.ఆర్. నాయుడు ఆరు మండలాల అధ్యక్షులు .మరియు బిజెపి కార్యకర్తలు. అన్ని మోక్ష అధ్యక్షులు. భారీ సంఖ్యతో వెంకటగిరి లోని దేవాలయాలు .సందర్శించి ఎస్.ఎస్.ఆర్. నాయుడు శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ తల్లి యొక్క కృపతో శ్రీరామచంద్రుడు దయతో నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలు తో ఉండాలని కోరారు,ఈ కార్యక్రమంలో మండల నియోజకవర్గ బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏపీ సీఎం డిప్యూటీ సీఎం ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపిన సోమశేఖర్ నాయుడు

కాణిపాకం, స్వర్ణ సాగరం మార్చ్ 1



కాణిపాకం అభివృద్ధి కి సహకరిస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, స్థానిక శాసనసభ్యుల, దేవాదయ శాఖ, రెవిన్యూ శాఖ మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలియజేసిన మోతుకూరి సోమశేఖర్ నాయుడు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థాన దినదినం అభివృద్ధి చెందుతున్న దేవస్థానం, దేవస్థానం అభివృద్ధికి సహకరిస్తున్న వారికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసిన పూతలపట్టు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోతుకూరి సోమశేఖర్ నాయుడు.

# వేముల పోలయ్య కుటుంబానికి అండగా టీడీపీ నేత నెల్లూరు మోహన్ రెడ్డి



కోట స్వర్ణసాగరం మార్చి 1

కోట మండలం నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామానికి చెందిన వేముల పోలయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మరణించారు.ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా రైతు విభాగ కార్యదర్శి నెల్లూరు మోహన్ రెడ్డి వేముల పోలయ్య భౌతికకాయానికి పూలమాలవేసి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం పోలయ్య అంత్యక్రియల నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సహాయమును వారి కుటుంబానికి అందించి వేముల పోలయ్య కుటుంబానికి అండగా నిలిచి అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని నీకు ఎటువంటి సమస్య వచ్చిన నేను అండగా ఉంటానని వారికి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పోలయ్య కుటుంబ సభ్యులు ఆపద సమయంలో ఆపద్బాంధవుడిల ఆదుకున్న నెల్లూరు మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు మోహన్ రెడ్డి వెంట కట్టా శ్రీ శంకర్ రెడ్డి,మాజీ పెన్నక్క చెరువు ప్రెసిడెంట్ నేదురుమల్లి హరిప్రసాద్ రెడ్డి,అల్లు జనార్దన్ రెడ్డి,ఎంపీటీసీ నారాయణ బూత్ కన్వీనర్ గుండాల సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

# నిస్సహాయులకు ఆపద్బాంధవుడు..

## - మాచిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి

మనుబోలు, స్వర్ణ సాగరం :





చంద్రమౌళి నగర్ గిరిజన కాలానికి చెందిన మహిళా గడ్డం పద్మా కాన్సర్ వ్యాధి బారిన పడి కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులు పడుతుంది. అదేవిధంగా బద్వేల్ రోడ్డులోని సంఘమేశ్వర కాలనీ లో విధ్యుత్ ప్రభావం వాళ్ళ ఇల్లు కాలిపోయి కుటుంబం విధినా పడింది. ఇటువంటి క్లిష్ట పరిస్థితి గమనించిన శ్రీ సేవానాథమ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మాచిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి తన ట్రస్ట్ బృందం తో నగదు, బట్టలు వంట సామాగ్రి, అదేవిధంగా స్థానిక అరుంధతి వాడలో మాతమ్మ గుడి ఏర్పాటుకు 50 వేల రూపాయలు విరాళంగా ఆదివారం ట్రస్ట్ కార్యాలయం నందు అందజేశారు. ఇలా ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తున్న శ్రీనాథ్ రెడ్డిని మనుబోలు ప్రజలు అభినందిస్తున్నారు.

# కరీంనగర్ గడ్డపై ఉద్యమకారుల కృతజ్ఞత సభ




స్వర్ణ సాగరం డోర్నకల్ మార్చ్ 01

ప్రత్యేక రాష్ట్ర సాధనకై ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న ఉద్యమంలో జీవితాలను పణంగా పెట్టి ఉద్యమ కెరటాలై,జైలు గోడలు ముద్దాడి ఎట్టకేలకు పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తిలు చేసిన విషయం తెలిసిందే.కాంగ్రెస్ పార్టీ 2024 అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా హామీలు అమలు చేయాలని వివిధ మార్గాల్లో ప్రభుత్వానికి విన్నవించారు.ఇటీవల న్యాయస్థానం ఉద్యమకారులకు ప్రభుత్వం ప్రకటించిన హామీలను గడువులోగా అమలు చేయాలని ఆదేశించింది.దశాబ్ద కాల వాంఛ తీరుతుండడంతో కరీంనగర్ గడ్డపై ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ నేతృత్వంలో భారీ కృతజ్ఞత సభ నిర్వహించారు.అట్టి సభకు రాష్ట్ర నలుమూలల నుంచి ఉద్యమకారులు తరలి వెళ్లారు. మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు మేకల రామారావు ఆధ్వర్యంలో పర్శా నాయక్,కృష్ణమూర్తి,మామిడి నాగరాజు,రామ్ చందర్,రవి, అజ్గర్,కొమురెల్లి,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మిట్టపల్లిలో తెదేపా కె ఎస్ ఎస్ సర్వే.



రామకుప్పం స్వర్ణసాగరం మార్చ్ 1

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పెద్దల సూచనల మేరకు రామకుప్పం మండలం వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నేతలు మరియు కార్యకర్తలు అత్యంత వేగవంతంగా కుటుంబ సాధికార సమితి సభ్యులు సర్వేను నిర్వహిస్తున్నారు. రామకుప్పం మేజర్ గ్రామపంచాయతీ మిట్టపల్లి బూతు నెంబర్ 69 లో కె ఎస్ ఎస్ మాజీ మండల అధ్యక్షుడు సి ఆంజనేయ రెడ్డి పరిధిలోని ఇళ్లకు తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు వెళ్లి పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రభుత్వం నుండి ఆ ఇల్లుకు చేకూరిన అభివృద్ధి పొలాలను సంక్షేమ పథకాలను వివరించారు అలాగే వారికి కావలసిన పనులు మరియు సౌకర్యాలను సేకరించి పార్టీ అధినాయకత్వానికి పంపించడానికి సంబంధిత పారాలను పూరించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకటరమణ, పంచాయతీ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కేశవరెడ్డి, ముఖ్య నేతలు సుబ్బన్న, చలపతి తదితరులు పాల్గొన్నారు.

# జై భారత్ నేషనల్ పార్టీఅధ్యక్షుని కలిసినసర్వేపల్లి నియోజకవర్గపార్టీ ప్రతినిధి శరత్

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మార్చి 1



తోటపల్లి గూడూరుమండలానికి చెందిఆయా రంగాలలో తన వంతు సామాజిక సేవలు అందిస్తూ సర్వేపల్లి నియోజకవర్గ జై భారత్ పార్టీ ప్రతినిధిగా కొనసాగుతున్న మద్దిలేటి శరత్అనంతపూర్ కు విచ్చేసిన మాజీ జెడి పివి లక్ష్మీనారాయణ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు మెమెంటో అందజేశారుఈ సందర్భంగా నియోజకవర్గంలోపార్టీ పనితీరు ఇతర విషయాలపై లక్ష్మీనారాయణకువివరించినట్లు తెలిపారు పార్టీ పటిష్టతకు కృషి చేయాల్సిన అవసరాన్నిపార్టీ అధినేత లక్ష్మీనారాయణ గుర్తుచేసినట్లు శరత్ తెలిపారు

# ఎంఎల్ఏ సోమిరెడ్డి పైమాజీ మంత్రి కాకాణివిమర్శలను ఖండించిన జనసేన నేత బొబ్బెపల్లి





మనుబోలుస్వర్ణ సాగరం మార్చి 1

సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పై మాజీ మంత్రి కాకాణిగోవర్ధన రెడ్డి విమర్శలను సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఏఎంసి డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు ఖండించారు.ఆదివారం

మండలంలోని కాగితాల పూరువద్ద సర్వే నెంబర్ 434 ప్రభుత్వ భూమిని పరిశీలించారు పరిశీలించారు.సోమిరెడ్డి 33 ఎకరాల భూమిని నూరుకోట్లకు స్కెచ్ వేశారని అసత్య ఆరోపణలు చేయడంఅర్థరహితమన్నారు.ప్రజాస్వామ్యంలో ఇటువంటి విమర్శలు మంచి పరిణామం కాదన్నారు.ఈ పరిశీలనలోమనుబోలు మండల అధ్యక్షులు పెనుబాక ప్రసాద్

కంటే సుధాకర్ జాకీర్ మహేష్ శివరాత్రి సందీప్ ముత్తుకూరు మండలం నాయకులు రహీం కోలా అశోక్ కావలి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు

# జూనియర్ ఎన్టీఆర్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన సినీ హీరో శ్రీ విష్ణు






కోట స్వర్ణసాగరం మార్చి 1

కోట మండలం నందమూరి ఫ్యాన్స్ మీజూరు మధుబాబు ఎంబేటీ రూపేష్ ఆధ్వర్యంలో జూనియర్ ఎన్టీఆర్ క్యాలెండర్ ను సినీ హీరో శ్రీ విష్ణు నెల్లూరులో ఆదివారం ఆవిష్కరించారు.ఎస్.ఎన్.కే ఫంక్షన్ హాల్ కు సినీ హీరో శ్రీ విష్ణు ఓ సినిమా ప్రమోషన్ కొరకు వచ్చిన సందర్భంగా నెల్లూరు జిల్లా ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ సుభాష్ గుప్తా తో కలిసి మీజూరు మధుబాబు,రూపేష్ హీరో శ్రీ విష్ణు ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా మీజూరు మధు బాబు మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ క్యాలెండర్ ను సినీ హీరో శ్రీ విష్ణు చేతుల మీదుగా ఆవిష్కరించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.తెలుగు చలనచిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకుని నందమూరి వంశంలో జన్మించి తాతగారి నట వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని నేడు టాలీవుడ్లో తిరుగులేని సూపర్ స్టార్గా ఎదిగారన్నారు.తన అద్భుతమైన నటన,డ్యాన్స్ మరియు డైలాగ్ డెలివరీతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నందమూరి ఫ్యాన్స్ పాల్గొన్నారు.

# ధైర్య స్పర్శ లో భాగంగా నిరుపయోగంగా ఉన్న ప్రజాస్థాన్ని బస్టాండ్ గా మార్చిన పోలీసులు






**కాణిపాకం, స్వర్ణ సాగరం మార్చ్ 1:**

చిత్తూరు జిల్లా ఎస్పీ ఆలోచనలో భాగంగా ప్రజలు ధైర్యంగా ఉండుటకు మరియు భరోసా కల్పించుటకు గాను ధైర్య స్పర్శ అను ప్రోగ్రామ్ ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా మొదటి దశలో కాణిపాకం పిఎస్ లిమిట్స్ లో ఉన్నటువంటి కాకర్ల వారి పల్లి చెరువు దగ్గర చింత చెట్టు కింద చెట్లు పొదలు మరియు రాళ్లు ముళ్ళ చెట్లు గలవు, అక్కడ తరచుగా మందు తాగుతూ అసంఘిక కార్యక్రమాలు జరిగేవి. ఆ దారిలో పోవు అరుణానగర్, చినకాంపల్లి వడ్రంపల్లి మరియు దామర కుంట ప్రజలు మరీ ముఖ్యంగా స్త్రీలు చిన్నపిల్లలు భయపడి ఇబ్బందులు పడేవారు, ఈ ధైర్య స్పర్శ కార్యక్రమంలో భాగంగా కాకర్ల వారి పల్లి నందు ప్రదేశాన్ని ఎంచుకొని సదరు ప్రదేశంలోని ముల్లు పొదలను తొలగించి అక్కడ మట్టిని తోలించి లెవెలింగ్ చేయించి, అక్కడ కూర్చుని విధంగా సిట్టింగ్ చైర్ లను ఏర్పాటు చేసి మరియు సిసి కెమెరాలను ఏర్పాటు చేయడమైనది. అక్కడ ధైర్య స్పర్శ ఒకే సూచిక బోర్డును ఏర్పాటు చేయడమైనది, ఇప్పుడు ఆ ప్రదేశంలను ప్రజలు ఒక బస్టాండ్ గా వాడుకుంటూ తమ ఊర్లకు ధైర్యంగా వెళుతున్నారు, ఇప్పుడు అటువైపు వెళ్లే ప్రజలు నిర్భయంగా వెళ్తున్నారు మరియు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఇలాంటి కార్యక్రమాలు ఇంకా చేస్తే బాగుంటుంది అని ప్రజలు పేర్కొన్నారు. అలానే ఇక్కడ ధైర్య స్పర్శ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. వారి సాయంతో ఇక్కడ ఏదేని అసంఘిక కార్యక్రమాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయి అని తెలిపారు, ఈ కార్యక్రమంలో భాగస్వాములైన కాణిపాకం పంచాయతీ సిబ్బంది మరియు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారు, హిమాద్రి నాయుడు మనోజ్ నాయుడు లకు పోలీస్ వారు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది, స్థానిక ప్రజలు జిల్లా ఎస్పీకి కాణిపాకం ఎస్సై కి ధన్యవాదాలు తెలియజేశారు.

# డాక్టరేట్ గ్రహీత టియంఆర్ కు ఘన సన్మానం.

## మాజీ ఏఎంసి చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో టిఎంఆర్ ను ఘన సన్మానించిన నేతలు.

**స్వర్ణ సాగరం (నాయుడుపేట) మార్చ్ 01.**

గ్రామీణప్రాంతాల్లో ఉత్తమ విద్యాభివృద్ధి సాధించి, అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా అమెరికన్ యూనివర్సిటీ డాక్టరేట్ ను అందుకున్న టిఎంఆర్ విద్యా సంస్థల అధినేత తంబిరెడ్డి మనోహర్ రెడ్డిని నాయు డుపేట మాజీ ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. అమెరికన్ యూనివర్సిటీ డాక్టరేట్ గ్రహీత తంబిరెడ్డి మనోహర్ రెడ్డిని ఆదివారం నాయుడుపేట పట్టణంలోని మాజీ ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి నివాసంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా టిఎంఆర్ విద్యా సంస్థల అధినేత ,అమెరికన్ యూనివర్సిటీ డాక్టరేట్ గ్రహీత తంబిరెడ్డి మనోహర్ రెడ్డికి ఏఎంసీ మాజీ చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి శాలువా కప్పి,పూలమాలవేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే నాయకులు గొట్టిపాటి రవీంద్ర రెడ్డి,ముప్పాళ్ళ గోపాల్ రెడ్డి,గోవా మాధవయ్య,కుప్పు గారి సుబ్రహ్మణ్యం,చెన్నూరు సుబ్బరామి రెడ్డి,బైరు ఈశ్వంయ్య,పాలవల్లి రవికుమార్ పలువురు నాయకులు డాక్టరేట్ గ్రహీత టిఎంఆర్ కు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ తన సోదరుడు టిఎంఆర్ విద్యాసంస్థల అధినేత అమెరికన్ యూనివర్సిటీ డాక్టర్ రేట్ గ్రహీత తంబిరెడ్డి మనోహర్ రెడ్డి సామాజిక సేవ,గ్రామీణ ప్రాంత విద్యాభివృద్ధికి చేసిన సేవలను గుర్తించి అమెరికన్ యూనివర్సిటీ (యుఎస్ఎ)డాక్టరేట్ ను ప్రధానం చేయడం అభినందనీయమన్నారు.గత నాలుగు దశాబ్దాలుగా విద్యావృతిలో కొనసాగుతూ, అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన తంబిరెడ్డి మనోహర్ రెడ్డి డాక్టరేట్ పట్టా పొందడం ఆనందంగా ఉందని పలువురు పేర్కొన్నారు.నాలుగు దశాబ్దాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ ప్రైవేటు విద్యా సంస్థలను నెలకొల్పి తీరప్రాంత గ్రామాలలో పేద విద్యార్థులకు అందుబాటులో కార్పొరేట్ విద్యను అందిస్తూ విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న తంబిరెడ్డి మనోహర్ రెడ్డి మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు ఆకాంక్షించారు.



# టీటీడీ, విజిలిన్స్ మధ్య పదవీ విరమణ పొందిన తిరుమల శ్రీనివాసులు

## ఉత్తమ ఉద్యోగిగా పలుమార్లు సత్కారం

**రేణిగుంట స్వర్ణ సాగరం మార్చి 01**

తిరుమల క్షేత్రంలో భక్తి, నిబద్ధత, క్రమశిక్షణలకు ప్రతిరూపంగా నిలిచిన తిరుమల మోహన్ తనయుడు తిరుమల శ్రీనివాసులు 44 సంవత్సరాల సుదీర్ఘ సేవా ప్రస్థానానికి తెర దించుతూ గౌరవప్రదంగా పదవి విరమణ చేశారు. వాలంటీర్‌గా ప్రారంభమైన ఆయన ప్రయాణం అటెండర్‌గా పదోన్నతి పొంది వివిధ విభాగాల్లో నిబద్ధతతో సేవలు అందిస్తూ ఉత్తమ ఉద్యోగిగా సత్కారం పొందే స్థాయికి ఎదిగారు. 1982లో దేవస్థానంపై అపార భక్తితో వాలంటీర్‌గా సేవలు ప్రారంభించిన శ్రీనివాసులు, తొమ్మిది సంవత్సరాలు నిస్వార్థంగా విధులు నిర్వహించారు. 1991లో ఆయనకు శాశ్వత ఉద్యోగిగా గుర్తించి నియామకం లభించగా, అటెండర్‌గా తన అధికారిక సేవా ప్రస్థానాన్ని ప్రారంభించారు. అప్పటి నుండి 2026 వరకు 35 సంవత్సరాలు ఉద్యోగిగా, మొత్తం 44 సంవత్సరాలు తిరుమల తిరుపతి దేవస్థానానికి అంకితభావంతో సేవలందించారు. పలు విభాగాల్లో సమర్థవంతమైన బాధ్యతలు, శ్రీనివాసులు దేవస్థానంలోని అనేక కీలక విభాగాల్లో సేవలు అందించారు. తిరుపతి గోవిందరాజు సత్రం రిసెప్షన్ విభాగంలో భక్తులకు సేవలు అందించారు. మ్యూజిక్ కాలేజీలో పరిపాలనా విధులు నిర్వహించారు, పిమ్మట అలిపిరి టోల్ ప్లాజాలో భక్తుల రాకపోకల సమన్వయం బాధ్యత కొద్దిరోజులు చూశారు, మరీ ముఖ్యంగా టీటీడీ ప్రెస్ పబ్లికేషన్ విభాగంలో 12 సంవత్సరాల సేవలను అందించారు, తరువాత తిరుమల సప్తగిరి గెస్ట్ హౌస్‌లో బాధ్యతలు నిర్వహిస్తూ, తిరుమలలో అసిస్టెంట్ శరాఫు హోదాలో కూడా కొద్ది రోజులు విధులు నిర్వహించారు, అంతేకాక అన్నదానం ట్రస్ట్‌లో కూడా ఆయన సేవలు అందించారు. ప్రతి విభాగంలోనూ ఆయన కర్తవ్యనిష్ఠ, సమయపాలన, భక్తుల పట్ల వినయపూర్వక వ్యవహారం ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయి. ఉత్తమ ఉద్యోగి అవార్డులతో గౌరవం శ్రీనివాసులు తమ సేవా ప్రస్థానంలో రెండు సార్లు ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకున్నారు. ఒకసారి మాజీ ఈఓ సాంబశివరావు చేతుల మీదుగా, మరొకసారి ఈఓ ఎ.వి.ధర్మారెడ్డి ఆధ్వర్యంలో సత్కారం పొందారు. ఇది ఆయన సేవలకు లభించిన విశిష్ట గుర్తింపుగా నిలిచింది. నాలుగు దశాబ్దాలకుపైగా తిరుమల క్షేత్రంలో భక్తులకు సేవలందించిన శ్రీనివాసులు, విధి నిర్వహణలో ఎల్లప్పుడూ భక్తి, నిజాయితీ, క్రమశిక్షణలను పాటించారు. సహచర ఉద్యోగులు, ఉన్నతాధికారులు ఆయనను నిబద్ధత గల ఉద్యోగిగా ప్రశంసించారు. పదవీ విరమణ సందర్భంగా సహోద్యోగులు, భక్తులు, సన్నిహితులు ఆయన సేవలను స్మరించుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. తిరుమల క్షేత్రానికి అంకితమైన ఈ సేవా యజ్ఞం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అందరూ కోరుకున్నారు. ఈరోజు పదవీ విరమణ వేడుక సందర్భంగా తిరుమల శ్రీనివాసులు మాట్లాడుతూ తాను ఇన్ని సంవత్సరాల విధులు నిర్వహించడానికి తమతోటి సహుద్యోగులు ఎందరో అందించిన సహాయ, సహకారాలు సానుకూలత ఎంతో గొప్పవని ఆయన అన్నారు. అంత మాత్రమే కాక తమ పైనున్న అధికారుల ప్రోత్సాహం ఎప్పటికప్పుడు తనను కర్తవ్య నిర్వహణలో ఉత్తేజ పరిచిందని ఆ ఆయన గుర్తు చేశారు. దేవస్థానం వారికి విజిలెన్స్ విభాగం వారికి తానెంతో రుణపడి ఉన్నానని ఆయన తెలియజేశారు. తమ సతీమణి మోహన ప్రతిరోజు తనకు వెన్నుదన్నుగా నిలిచి ఎంతో సహకారంగా నిలిచారని, తమ సోదరి శోభ మరియు ఇతర కుటుంబ సభ్యుల ప్రోత్సహం తో తాను ఇన్ని సం వత్సరాల సర్వీస్ చేయగలగానని అన్నారు, ఈ కార్యక్రమానికి సహుద్యోగులు, మిత్రు లు, శ్రేయోభిలాషులు, ఆత్మీయతలు, కుటుంబ సభ్యులు, బంధువులు హాజరయ్యారు.





# ప్రశాంతంగా పరీక్షలు నిర్వహణ



**ముత్తుకూరు.. స్వర్ణ సాగరం**

మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల కేంద్రంగా ఆదివారం 2025 -26 విద్యా సంవత్సరంలో ఐదవ తరగతి ప్రవేశం, జూనియర్ ఇంటర్మీడియట్ పరీక్ష, జూనియర్ ఇంటర్ ఐఐటి నీట్ ప్రవేశ పరీక్షలు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. ఈ సందర్భంగా ఐదవ తరగతి ప్రవేశ పరీక్షకు 201 మంది బాలికలు హాజరు కావలసి ఉండగా 176 మంది, జూనియర్ ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్షకు 270 మంది బాలికలకు గాను 234 మంది, ఐఐటి నీట్ పరీక్షకు 193 మంది విద్యార్థినిలు పరీక్ష రాయాల్సి ఉండగా 165 మంది హాజరైనట్లు ప్రిన్సిపల్ సుజాత వెల్లడించారు. ఈ మూడు పరీక్షలకు 89 మంది విద్యార్థినిలు పరీక్షకు హాజరు కాలేదని ప్రిన్సిపల్ తెలిపారు. పోలీస్ బందోబస్తు మధ్య ప్రశాంత వాతావరణంలో పరీక్ష నిర్వహణ సాగిందన్నారు. పరీక్షా కేంద్రాన్ని ఫ్లయింగ్ స్క్వాడ్ స్వప్న, పరిశీలకులు కాళేశ్వరరావు తనిఖీ చేసినట్లు ప్రిన్సిపాల్ తెలియజేశారు.

# డీఎస్పీ అధ్యక్షతన ప్రజలకు అవగాహన

## పాల్గొన్న సి.ఐ మంజునాథ్ రెడ్డి, పోలీస్ సిబ్బంది

**రేణిగుంట స్వర్ణ సాగరం మార్చి 01**





రేణిగుంట డీఎస్పీ వై. శ్రీనివాసరావు, సి.ఐ మంజునాథ్ రెడ్డి, గాజులమండ్యం పోలీస్ సిబ్బందితో కలిసి ఆదివారం రేణిగుంట మండలం తూకివాకం పంచాయతీ పరిధిలోని కాటన్ మిల్లు పరిసర ప్రాంతాల కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలు, యువత భవిష్యత్తుపై దాని ప్రభావం గురించి ప్రజలకు, ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండి విద్య, ఉపాధి, క్రీడల వైపు దృష్టి సారించాలని సూచించారు. అదేవిధంగా సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు, ఆన్‌లైన్ మోసాల నివారణ చర్యలు, మహిళలపై జరిగే నేరాల నివారణ మరియు అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సహాయం పొందే విధానం గురించి వివరించారు. అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. పోలీసు శాఖ ప్రజలతో కలిసి పనిచేస్తూ సురక్షిత సమాజ నిర్మాణానికి కట్టుబడి ఉందని డీఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువత, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మారని శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సిబ్బంది తీరు



**స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్**

వెంకటగిరి శివారు ప్రాంతమైన ఆంజనేయపురం గ్రామానికి చెందిన ఒక గిరిజన మహిళ తన రెండవ ప్రసవం కోసం శనివారం శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేరింది. ఆమెకు సంబంధించిన అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం, వైద్యులు ఆమెకు కాన్పు కష్టమని, తల్లి లేదా బిడ్డలలో ఎవరైనా ఒకరు మాత్రమే బ్రతికే అవకాశం ఉందని తెలియజేశారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, నిన్న సాయంత్రం ఏడు గంటల తర్వాత ఆమెను తిరుపతిలోని మహిళా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఏరియా ఆసుపత్రి సిబ్బంది వెంటనే తొట్టంబేడు 108 అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించారు.శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి నుండి తిరుపతికి బయలుదేరిన క్రమంలో, మార్గమధ్యంలో మేర్లపాక టోల్‌గేట్ సమీపంలో ఆ గిరిజన మహిళ ఒక మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఈ సంఘటన అనూహ్యంగా జరగడంతో, 108 అంబులెన్స్ సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి, తల్లికి మరియు బిడ్డకు అవసరమైన సహాయాన్ని అందించారు. అదృష్టవశాత్తు, తల్లి మరియు బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారు. ఈ క్లిష్ట సమయంలో తమకు అండగా నిలిచి, సురక్షితంగా ప్రసవం జరిగేలా చూసిన 108 సిబ్బందికి ఆ గిరిజన దంపతులు తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సంఘటన శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు మరియు సిబ్బంది పనితీరుపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఒకవైపు ఆసుపత్రి సిబ్బంది కాన్పు కష్టమని చెప్పి, మరో ఆసుపత్రికి తరలించగా, మార్గమధ్యంలోనే ప్రసవం జరగడం గమనార్హం. ఇది ఆసుపత్రిలో సరైన వైద్య నిర్ధారణ మరియు చికిత్సా విధానాలపై సందేహాలను కలిగిస్తుంది.ఈ సంఘటన ఆసుపత్రిలో గిరిజన మహిళలకు అందుతున్న వైద్య సేవలు, ముఖ్యంగా ప్రసూతి సేవలు ఎంతవరకు సమర్థవంతంగా ఉన్నాయో తెలియజేస్తుంది. ఆసుపత్రి సిబ్బంది మరింత అప్రమత్తంగా మరియు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఈ సంఘటన స్పష్టం చేస్తుంది. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా, ఆసుపత్రిలో వైద్య సేవలను మెరుగుపరచడానికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ సంఘటన 108 అంబులెన్స్ సిబ్బంది యొక్క అంకితభావాన్ని మరియు సమయస్ఫూర్తిని మరోసారి నిరూపించింది. వారి సేవలు ఎంతో మందికి ప్రాణాలను నిలబెడుతున్నాయి. ఈ సంఘటన ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలను మరింత పటిష్టం చేయాల్సిన ఆవశ్యకత స్పష్టంగా కనిపిస్తుంది.



## బుచ్చిబాబుని రామ్ చరణ్ అస్సలు వదలట్లేదు

మెగాహీరో రామ్ చరణ్ లేటెస్ట్ సినిమా 'పెద్ది'. బుచ్చిబాబు దర్శకుడు. లెక్క ప్రకారం మార్చి 27న పాన్ ఇండియా వైడ్ రిలీజ్ అని ప్రకటించారు. కానీ షూటింగ్ ఇంకా పెండింగ్ ఉండేసరికి వాయిదా వేశారు. ఏప్రిల్ 30న థియేటర్లలో తమ మూవీ విడుదల కానుందని కొన్నిరోజుల క్రితం పోస్టర్ వదిలారు. తాజాగా ఓ వైపు చివరి దశ చిత్రీకరణ జరుగుతోంది. మరోవైపు డబ్బింగ్ కూడా మొదలుపెట్టేశారు. తాజాగా ఆ వీడియోని చరణ్.. తన సోషల్ మీడియాలో పంచుకున్నారు.

'ఏమది' అనే డైలాగ్ చెబుతున్న వీడియోని పోస్ చేసిన చరణ్.. ఇందులో దర్శకుడు బుచ్చిబాబుని కూడా ఓ రేంజులో ఆటాడుకున్నట్లు కనిపించాడు. 'చికిరి చికిరి పాటలో మోహిత్ చౌహన్ వాయిస్‌కి నువ్వు ఎంత యాక్టింగ్ చేశావంటే ఆయనే పాడాడా అని డౌట్ వచ్చిందయ్యా. నా డబ్బింగ్‌లో అలా యాక్ట్ చేయకు' అని చరణ్ తెగ ఏడిపించేశాడు. ఈ వీడియో ఫన్నీగా అనిపిస్తూ అభిమానుల్ని ఎంటర్‌టైన్ చేస్తోంది. 'పెద్ది' నుంచి వచ్చిన తొలి పాట 'చికిరి చికిరి' అద్భుతమైన రెస్పాన్స్ సొంతం చేసుకుంది. సోమవారం(మార్చి 02) ఈ మూవీ నుంచి రెండో సాంగ్ రిలీజ్ కానుంది. ఇకపోతే స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌తో తీసిన ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్. కన్నడ హీరో శివరాజ్ కుమార్ కీలక పాత్ర చేశారు. జగపతిబాబు, దివ్యేందు తదితరులు ఇతర కీలక పాత్రలు పోషించారు. ఏఆర్ రెహమాన్ సంగీతమందించారు.

## పెళ్లిపై స్పందించిన త్రిష.. నచ్చిన వ్యక్తి దొరికినప్పుడేనంటూ ఆసక్తికర వ్యాఖ్యలు

దక్షిణాది సినీ పరిశ్రమలో రెండు దశాబ్దాలుగా అగ్ర కథానాయికగా వెలుగొందుతున్న త్రిష కృష్ణన్ మరోసారి తన వ్యక్తిగత జీవితం గురించి చేసిన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. నటనతో పాటు తన వ్యక్తిత్వంతోనూ ప్రత్యేక గుర్తింపు పొందిన త్రిష పెళ్లి, విడాకులు, సహజీవనం వంటి అంశాలపై గతంలో వెల్లడించిన అభిప్రాయాలు తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒక ఇంటర్వ్యూలో "మీ పెళ్లి ఎప్పుడు?" అనే ప్రశ్నకు త్రిష స్పష్టమైన సమాధానం ఇచ్చారు. "చాలామంది నన్ను పెళ్లి గురించి అడుగుతుంటారు. కానీ నాకు ఒకటే సమాధానం ఉంది. నాకు నచ్చిన, సరైన వ్యక్తి దొరికితేనే నేను పెళ్లి చేసుకుంటాను. ఒకవేళ అలాంటి వ్యక్తి దొరకకపోతే పెళ్లి జరగకపోయినా నాకు ఎలాంటి అభ్యంతరం లేదు," అని ఆమె తెలిపారు. త్రిష వ్యాఖ్యల్లో స్పష్టత, ఆత్మవిశ్వాసం కనిపించాయి. పెళ్లి అనేది కేవలం సమాజం కోసం తీసుకునే నిర్ణయం కాదని, జీవితాంతం కలిసి జీవించగలమనే నమ్మకం కలిగినప్పుడే ఆ అడుగు వేయాలని ఆమె అభిప్రాయపడ్డారు. "నేను పెళ్లి చేసుకుంటే అది విడాకుల వరకు వెళ్లకూడదని భావిస్తున్నాను. అందుకే తొందరపడి ఎలాంటి తప్పుడు నిర్ణయం తీసుకోను," అని త్రిష వివరించారు. తన స్నేహితుల్లో చాలామంది ఇష్టం లేని పెళ్లిళ్లు చేసుకుని బాధపడుతున్నారని, అలాంటి జీవితం తనకు వద్దని ఆమె స్పష్టం చేశారు.ఇష్టం లేని వ్యక్తితో కలిసి నరకం అనుభవించడం కంటే ఒంటరిగా ఉండటం మేలని త్రిష అభిప్రాయపడ్డారు. ప్రేమలో పడటం కంటే తన జీవితాన్ని పంచుకోగలిగే మంచి భాగస్వామి కావాలని, తనకు నచ్చిన వ్యక్తితో సంతోషంగా జీవించడమే తన లక్ష్యమని తెలిపారు. త్రిష చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం నెట్టింట చర్చనీయాంశంగా మారాయి. ఆమె అభిప్రాయాలకు కొందరు మద్దతు తెలుపుతుండగా, మరికొందరు వివిధ కోణాల్లో స్పందిస్తున్నారు. అయితే పెళ్లి విషయంలో సమాజపు ఒత్తిడికి లోనుకాకుండా, తన నిర్ణయాన్ని తాను తీసుకోవాలనే సందేశాన్ని త్రిష స్పష్టంగా ఇచ్చారని అభిమానులు అభిప్రాయపడుతున్నారు.ఇదిలా ఉంటే, త్రిష ప్రస్తుతం పలు ఆసక్తికర ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. కెరీర్ పరంగా వరుస అవకాశాలతో దూసుకుపోతూనే, వ్యక్తిగత జీవితం విషయంలో మాత్రం ఆచితూచి అడుగులు వేస్తున్నారని చెప్పాలి. కాగా, ఈ మధ్య విజయ్ డైవర్స్ ఇష్యూలో త్రిష పేరు బయటకు రావడం హాట్ టాపిక్ అయిన విషయం విదితమే.





## అల్లు అర్జున్ అలా చెప్పేసరికి ఎగిరి గంతేశాను

సాధారణంగా యాంకర్స్, సీరియల్ నటులు.. సినిమాల్లో ఛాన్సులు దక్కించుకునేందుకు చాలానే కష్టపడుతుంటారు. వీళ్లలో కొందరికి అప్పుడప్పుడు ఊహించని అవకాశాలు దక్కుతూ ఉంటాయి. అలాంటి వాళ్లలో హరితేజ ఒకరు. 20కి పైగా సీరియల్స్‌లో నటించిన యాంకర్‌గానూ పలు ఈవెంట్స్ హోస్టింగ్ చేసింది. బిగ్‌బాస్ తొలి సీజన్‌లో పాల్గొని ఫినాలే వరకు వచ్చి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తర్వాత వరసగా పలు తెలుగు సినిమాల్లో సహాయ పాత్రల్లో కనిపించింది. కొన్నిరోజుల క్రితం ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఈమె.. అల్లు అర్జున్ మూవీలో ఛాన్స్ రావడంతో తను ఎలాంటి సాహసం చేశానో బయటపెట్టింది. 'అల్లు అర్జున్ పక్కన స్లిమ్, ఫెర్ఫెక్ట్‌గా కనిపించాలని పెద్ద నిర్ణయం తీసుకున్నాను. 'డీజే'(దువ్వాడ జగన్నాథం)లో అవకాశం వచ్చిన తర్వాత స్లిమ్‌గా కనిపించాలని వరసగా 15 రోజులు ఆహారం తినడం మానేశాను. కేవలం లిక్విడ్ డైటే తీసుకున్నాను. దాంతో కొంత సన్నబడి సినిమాలో బాగానే కనిపించాను. షూటింగ్ రేపు ఉందనగా ముందురోజు ఉత్సాహంతో నిద్ర కూడా పట్టలేదు. ఇక సెట్‌లో జరిగిన సంఘటన అయితే జీవితంలో మర్చిపోలేని జ్ఞాపకం. సెట్‌కి వెళ్లగానే అల్లు అర్జున్,నా దగ్గరకు వచ్చి 'బిగ్‌బాస్'లో నీ ఫెర్ఫార్మెన్స్ చూశాను. నీ వర్క్ చాలా నచ్చింది' అని అన్నారు. ఆ మాట వినగానే ఎగిరి గంతేశాను' అని హరితేజ.. బన్నీతో పనిచేసిన అనుభవం గురించి చెప్పుకొచ్చింది. బిగ్‌బాస్ షో నుంచి బయటకొచ్చిన తర్వాత అఆ, రాజా ది గ్రేట్ తదితర సినిమాల్లో కాస్త గుర్తింపు ఉన్న పాత్రలు హరితేజ చేసింది. తర్వాత పెళ్లి చేసుకుంది. కొన్నాళ్ల క్రితమే కూతురు పుట్టడంతో ఫ్యామిలీ లైఫ్ ఎంజాయ్ చేస్తోంది. బిగ్‌బాస్ 8వ సీజన్?లో వైల్డ్ కార్డ్ ఎంట్రీగా మళ్లీ వచ్చింది గానీ పెద్దగా మెప్పించకలేకపోయింది. ఏదేమైనా బన్నీ గురించి చెప్పి ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## ఒక్కటి తప్పితే మిగతా వాటి పరిస్థితి సేమ్





సాధారణంగా ఫిబ్రవరి నెలలో టాలీవుడ్ పెద్ద సినిమాలేం రిలీజ్ పెట్టుకోవు. ఎందుకంటే అంతకు కొన్నిరోజుల ముందే సంక్రాంతి ఉంటుంది. ఆ టైంలో స్టార్ హీరో తమ మూవీస్ విడుదల చేసి ప్రేక్షకుల్ని ఎంటర్‌టైన్ చేస్తుంటారు. దీంతో ఫిబ్రవరిలో దాదాపుగా మిడ్ రేంజ్ లేదా చిన్న చిత్రాలే విడుదల అవుతుంటాయి. ఈసారి కూడా అలానే వచ్చాయి కానీ ఓ సెంటిమెంట్ బ్రేక్ అయింది. ఇంతకీ ఏంటి విషయం? ఫిబ్రవరి తొలివారంలో చిన్న సినిమాలు చాలానే వచ్చాయి. వాటిలో కాస్తోకూస్తో చెప్పుకదగ్గది అంటే గుణశేఖర్ తీసిన 'యుఫోరియా'నే. చాన్నాళ్ల తర్వాత తన స్టైల్ మార్చి, ట్రెండీ యూత్ సబ్జెక్ట్‌తో మూవీ తీసినప్పటికీ ఫ్లాప్ అయింది. కమ్ బ్యాక్ ఇద్దామనుకున్నా సీనియర్ దర్శకుడికి నిరాశే ఎదురైంది. ఇవి కాకుండా విత్ లవ్, బరాబర్ ప్రేమిస్తా, ఆపరేషన్ పద్మ, బ్లడ్ రోజెస్, లగ్గం టైమ్, ఎర్రచీర తదితర మూవీస్ రిలీజయ్యాయి కానీ ఇవన్నీ కూడా డిజాస్టర్స్ అయ్యాయి. రెండోవారం విశ్వక్ సేన్-అనుదీప్ కాంబోలో 'ఫంకీ', సంతోష్ శోభన్ 'కపుల్ ఫ్రెండ్లీ' రిలీజ్ కాగా.. వీటిలో హిట్ అవుతుందనుకున్న ఫంకీ ఘోరమైన డిజాస్టర్ అయింది. ఏ మాత్రం అంచనాల్లేని 'కపుల్ ఫ్రెండ్లీ' సక్సెస్ అందుకుంది. హిట్ అనిపించుకుని ఊహించిన దానికంటే కాస్త ఎక్కువగాగనే కలెక్షన్స్ సొంతం చేసుకుంది. సీనియర్ నటుడు అర్జున్ దర్శకుడిగా మారి, కూతురినే హీరోయిన్‌గా పెట్టి తీసిన 'సీతా పయనం' కూడా ఫ్లాప్ అయింది. వీటితో పాటు అమరావతికి ఆహ్వానం, స్కై, నిలవే కూడా ఏ మాత్రం నిలబడలేకపోయాయి. మూడోవారంలో సుహాస్ 'హే బలవంత్', నవాబ్ కేఫ్ మూవీస్ వచ్చాయి. వీటిలో సుహాస్ సినిమా బాగుందని అన్నారు గానీ జనాలు ఎందుకో దీన్ని లైట్ తీసుకున్నారు. ఇక నవాబ్ కేఫ్ అయితే తొలిరోజుకే ఫ్లాప్ టాక్ ముద్ర వేయించుకుంది. చివరి వారం శ్రీ విష్ణు హీరోగా నటించిన 'విష్ణు విన్యాసం' అనే కామెడీ మూవీ రిలీజైంది. సోలో విడుదల కావడంతో ఏమైనా కలిసొస్తుందేమో అనుకున్నారు. ఇందులో కామెడీ ఏ మాత్రం నవ్వేలా లేకపోవడంతో జనాలు దీన్ని కూడా రిజెక్ట్ చేసినట్లే కనిపిస్తున్నారు. రేపటికల్లా దీని అసలు రిజల్ట్ ఏంటనేది తేలుతుంది. ఓవరాల్‌గా ఫిబ్రవరి నెలలో 20 సినిమాలు, థియేటర్లలోకి వస్తే ఒక్క 'కపుల్ ఫ్రెండ్లీ' మాత్రమే ఆకట్టుకుంది. కానీ ఇది మరీ అంత సూపర్ హిట్ అయితే కాలేకపోయింది. గత కొన్నాళ్ల నుంచి తీసుకుంటే 2020లో భీష్మ, 2021లో ఉప్పెన, 2022లో డీజే టిల్లు, 2023లో సర్, 2024లో ఊరిపేరు భైరవకోన, 2025లో తండేల్.. సక్సెస్ కావడంతో పాటు మంచి వసూళ్లు కూడా అందుకున్నాయి. ఈసారి మాత్రం అలాంటి మ్యాజిక్ ఏ సినిమా విషయంలోనూ జరగలేదు. తద్వారా కొన్నేళ్ల పాటు సాగిన సెంటిమెంట్ బ్రేక్ అయింది!